


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 01 మార్చి 2026

పేజీలు 22


# కనుల పండువగా లక్ష్మీ నారసింహుడి కళ్యాణం






- గోవింద నామస్మరణతో మార్మోగిన నృసింహాలయం
- స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సవిత
- కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్
- తరలివచ్చిన అతిథులు..మహిళా భక్తులు
- స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కందికుంటను ప్రశంసించిన ముఖ్య అతిథులు

కదిరి, మేజర్ న్యూస్

ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో నిర్వహించిన లక్ష్మీనారసింహుడి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ప్రజారోహణ నిర్వహించారు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపుడైన నృసింహుని కళ్యాణం ను వీక్షించడానికి ముక్కోటి దేవతలు హాజరవుతారని పురాణ కథనం.

02



## నేడు హంస వాహనంపై ఖాద్రీశుడు

**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు (ఆదివారం రాత్రి) స్వామివారు హంస వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. స్వామివారిని హంస వాహనంపై కొలువు తీర్చి.. హంస వాహన యొక్క ప్రాముఖ్యతను భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వివరించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా తోటం శెట్టి రాజ గోపాల్ శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరించనున్నారు.



అక్రమ ప్లాస్టిక్ వ్యర్థాల దహనం నిలిపివేత...

## స్పందన భళా..

ఫిర్యాదు చేసిన అనంతపురం డిస్కవర్ అనిల్ కుమార్

6 గంటల్లోనే స్పందించిన ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య..

తమ ఆరోగ్యాన్ని.. పంట పొలాలను రక్షించారని..
నేటి దినపత్రిక సూర్యకు తెలిపిన స్థానికులు..

పొల్యూషన్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్యతో డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్

04

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం జిల్లా సింగనమల మండలంలోని పశ్చిమ నరసాపురం గ్రామపంచాయతీ లో ఓ గాలి మరాల సంస్థ స్థలాన్ని లీజుకు తీసుకొని అక్కడ గుంతలు తవ్వి, ప్లాస్టిక్ వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారు. ఫలితంగా తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతోంది. పచ్చటి వ్యవసాయ పొలాల మధ్య కాలుష్య చిచ్చును రగులుచుతుండడంతో.. అనంతపురం డిస్కవర్ అనిల్ కుమార్ చలించిపోయారు.



## మోహిని అలంకరణలో లక్ష్మీ నరసింహ స్వామి

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలో గల కనుమ శ్రీ భునీలా సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా రెండవ రోజు స్వామి వారికి ఉదయం నుండి అభిషేక అర్చనలు నిర్వహించారు. శనివారం స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



## చిన్నారి కుటుంబానికి అండగా తెదేపా కూటమి ప్రభుత్వం

- రూ.1లక్ష 20వేల ఎల్ఓసి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు మేజర్ న్యూస్** : చిన్నారి కుటుంబానికి తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు . ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ కేంద్రానికి చెందిన కె.నారాయణస్వామి కుమార్తె చిన్నారి కె.భావన (5 సం.లు) అనారోగ్యానికి గురై విజయవాడలోని అనురాగ్ చిన్న పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆపరేషన్ కోసం 1లక్ష 20వేల రూపాయలు ఎల్ఓసి మంజూరు చేయించి అనంతపురం క్యాంప్ కార్యాలయంలో చిన్నారి తండ్రి నారాయణస్వామి కి అందజేశామని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముందడుగులు వేస్తోందని అన్నారు ఈ సందర్భంగా చిన్నారి తండ్రి నారాయణస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియజేశారు .

## నిరుద్యోగులకు ట్యాలీ కంప్యూటర్ కోర్సులో శిక్షణ

**శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు**
**ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో శిక్షణ కార్యక్రమం**
**ఈనెల రెండవ తేదీ నుంచి నూతన బ్యాచ్ ప్రారంభం**

**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 28:** నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగులూరులో ట్యాలీ కంప్యూటర్ కోర్సులో ఉచితంగా శిక్షణ అందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఉన్నతి ఫౌండేషన్ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ డిప్లమా పూర్తయిన ఫెయిల్ అయిన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల లోపు ఉన్నవారికి శిక్షణ అందిస్తామన్నారు. వారికి 35 రోజులపాటు శిక్షణ అందించడమే కాకుండా భోజనం మరియు వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. వారికి ర్యాలీ జీఎస్టీ కంప్యూటర్ స్కిల్స్ ఎం ఎస్ ఆఫీస్ స్పోకెన్ ఇంగ్లీష్ లైఫ్ స్కిల్స్ ఇంటర్వ్యూ ప్రిపరేషన్ స్కిల్స్ వర్క్ ప్లేస్ ఎథిక్స్ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ కల్పించి వారికి వివిధ సంస్థలలో నెలకు 18 వేల పైబడి జీతం అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈనెల రెండవ తేదీన నూతన బ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 90004 87423 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## అధికారుల తక్షణ చర్యలు


సూర్య
అధికారులు లేని కార్యాలయం మాకు ఎందుకు?



నార్పల మేజర్ న్యూస్ మండల పరిధిలోని తహసీల్దార్ అరుణకుమారి బదిలీ కావడంతో ఇంచార్జ్ బుక్కరాయసముద్రం తహసీల్దార్‌కి పోస్ట్ అప్పగించినప్పటికి వారుకూడా అనారోగ్య సమస్యలతో వెళ్లిపోయారు. నేటి దినపత్రిక సూర్యలో అధికారులు లేని కార్యాలయం మాకు ఎందుకని ప్రచురించడం జరిగింది. సంబంధిత అధికారులు స్పందించి పెద్దపప్పూరు మండలం రెగ్యులర్ తాసిల్దార్ ను నార్పల ఇంచార్జ్ తహాశీల్దార్ ఆర్ బాలాజీరాజు నియమించారు. తహసీల్దార్ ఇంచార్జ్ ఆర్ బాలాజీ రాజు శనివారం అధికారికంగా బాధ్యతలు చేపట్టి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, ధృవపత్రాల జారీ మరియు ప్రజా వినతులను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేసినట్లు తెలిపారు.

## సైబర్ మోసాలు,ఆన్లైన్ గేమ్‌లపట్ల అప్రమత్తంగా ఉండండి

**అవగాహన కార్యక్రమంలో ఎస్సై మహేష్**



**కుందుర్పి(మేజర్ న్యూస్):** ప్రజలందరూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుందుర్పిఎస్ఐ మహేష్ పేర్కొన్నారు మండల కేంద్రశీలోని శ్రీరాధాస్వామి విద్యాలయంలో పాఠశాల కరెస్పాండెంట్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆన్లైన్ గేములు,సైబర్ నేరాలపై విద్యార్థులకు శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కుందుర్పి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడితూ పిల్లలు తమ తల్లిదండ్రుల సెల్ఫోన్లను తీసుకుని సెల్ ఫోన్ గేమ్ ఆడుతున్న సమయంలో వచ్చే ప్రకటనలు నొక్కడం వల్ల అందులో మొబెల్ లో ఉన్న సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరుతుందన్నారు. దాంతో పాటు తల్లిదండ్రులు దాచుకున్న డబ్బుకుడా మాయం అవుతుందని కావున పిల్లలు ఆన్లైన్ గేములు ఆడొద్దు అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, రంగనాయకులు హనుమంతరాయుడు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కనుల పండువగా లక్ష్మీ నారసింహుడి కళ్యాణం



▸▸ మొదటి పేజీ తరువాయి

స్వామివారి కళ్యాణం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి, చేనేత శాఖా మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పట్టు వస్త్రాలను ప్రవచనాల మధ్య కళ్యాణ వేదిక వద్దకు తీసుకొొచ్చి అర్చకులకు అందజేశారు. శ్రీమన్నారాయణ కనులారా దర్శించినా సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. శనివారం రాత్రి శ్రీవారి కల్యాణాన్ని అశేషంగా తరలివచ్చి న భర్త జనం మధ్య వేద పండితులు శాస్త్రోత్తంగా వేద మంత్రాల మధ్య స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుమునుపు శ్రీదేవి భూదేవి సమేతుడైన లక్ష్మీ నారసింహుడిని పుష్పాలంకరణలతో ఆచార్య రిత్వికులు యాగశాలకు చేర్చారు. సంధ్యా సమయంలో శ్రీవారి కల్యాణోత్సవం కనుల పండుగ నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం నిర్వహించే వేదికను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఇలా వైకుంతమే మైమరిపించేలా వివిధ రకాల పుష్పాలు, పండ్లు, భారీ సెట్టింగ్ లు, విద్యుత్ దీప కాంతులతో తీర్చిదిద్దడంతో కళ్యాణ మండపం శోభాయమానంగా రూపుదిద్దుకొంది. ఆలయ గోపురాలతో సహా ఆలయ ఆవరణమంతా బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పుష్పాలు.. వివిధ రకాల విద్యుత్ దీప కాంతుల మధ్య లక్ష్మీ నారసింహుడి ఆలయం దేదీప్య మానంగా వెలుగులు విరజిమ్మాయి. స్వామివారి కల్యాణాన్ని వీక్షిం చడానికి మహిళా భక్తులు ఆశేషంగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించి ముగ్ధులయ్యారు. స్వామివారి ఆలయం గోవింద నాస్మరణతో మార్మోగింది. సందర్భంగానే స్వామివారి కళ్యాణం సందర్భంగా భక్తులు స్వామి, అమ్మవార్ల పేరిట చదివింపులు సైతం చదివించారు. కళ్యాణోత్సవానికి ఉభయ దారులుగా నామ రామచంద్రయ్య శెట్టి, వారి కుమారులు ఊపయదారులుగా వ్యవహరించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేం దుకు కర్ణాటక రాష్ట్రం నుంచి సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, సతీమణి కందికుంట యశోదాదేవి, ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, కదిరి ఆర్డిఓ వీవిఎస్ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో సీఐ డివి నారాయణరెడ్డి పర్యవేక్షణలో పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.





### ఎమ్మెల్యే కందికుంట పై ప్రశంసలు

కమిటీ శాసనసభ్యులు కందికుంటవెంకటప్రసాద్ స్వామి వారి కళ్యాణం సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను చూసి మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు , ప్రముఖులు కదిరి ఎమ్మెల్యే పై ప్రశంసలు కురిపించారు. వేలాదిమంది భక్తులకు స్వామివారి కళ్యాణం కనులారా.. మురిపించేలా ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో ఏర్పాట్లు గావించడంపై ప్రశంసలు కురిపించారు.

### స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి కనులారా వీక్షించడానికి ఎమ్మెల్యేలు సైతం హాజరయ్యారు. రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబ సభ్యులతో హాజరు కాగా, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అంతకు ముందు ఎమ్మెల్యే లు లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగింది.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

..ఎమ్మెల్యే అమిలినేని
..విద్యుత్ లైట్లు, చుట్టు కంప చెట్లు తొలగించి ఇబ్బంది లేకుండా చూస్తా



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** విద్యార్థుల చదువు కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని పట్టణం లో కూడా విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తనిఖీ చేశారు..వసతి గృహంలో ఉన్న గదులు, లైబ్రరీ, మినరల్ వాటర్ ప్లాంట్ వంటగది అన్ని పరిశీలించారు..వసతి గృహం కొండకు ఆనుకుని ఉండటం వలన తరచు ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని, వీధి లైట్లు లేకపోవడం, చుట్టూ కంపచెట్లు పెరిగి విద్యార్థులు బయపడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని దృష్టికి వసతి గృహం నిర్వాహకులు, విద్యార్థులు తీసుకువచ్చారు..స్పందించిన ఎమ్మెల్యే వారంలోగా వసతి గృహం చుట్టూ ఉన్న కంపచెట్లు తొలగించి, వీధిలైట్లు వేయిస్తానని హామీ ఇచ్చారు..అలాగే అటవి శాఖ అధికారులతో చర్చించి కాంపౌండ్ వాల్ చుట్టూ అవకాశం ఉంటే వేయించేలా చూస్తామని తెలిపారు..వసతి గృహం వద్ద ఎమ్మెల్యే అమిలినేని అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలను నాటారు అనంతరం విద్యార్థులతో కలసి నేల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట మెప్మా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. శ్రీసాయి యశోద స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కేంద్రాన్ని శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ డిజిటల్ సేవలను సద్వినియాగం చేసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### నిధుల కేటాయింపులో పక్షపాత

# ధోరణి సరికాదు

**– మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆరోపణ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పురపాలక సంఘంలో వార్డుల అభివృద్ధికి మంజూరైన నిధుల్లో సమతుల్యత పాటించకుండా , పక్షపాత ధోరణి ప్రదర్శించడం సరికాదని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అధికారులపై ఆరోపణలు గుప్పించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ భవనంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 అంశాలతో కూడిన అజెండాలోని 5వ అంశంలో వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు సాఫ్ట్ రుణం ద్వారా మంజూరైన రూ. 3 కోట్ల నిధులను కొన్ని వార్డులకు మాత్రమే కెటాయించడంతో 28వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం 7 వార్డులకు మాత్రమే నిధులు కెటాయించి మిగిలిన వార్డుల అభివృద్ధిని విస్మరించడం తగదన్నారు. ఆమోదం కోసం ఉంచిన 5 అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌన్సిలర్లు బండి అజయ్, డిష్ గోవిందు, లావణ్య, శారద తదితరులు కూడా ఆ అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అలాగే కూరగాయల మార్కెట్ లోని షాపింగ్ కాంప్లెక్స్ లో



ఉన్న కొన్ని షాపులను ఎలాంటి గుడ్ విల్ లేకుండా రూములు కెటాయించడం పై కూడా కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేసి, వాయిదా తీర్మానాన్ని కోరారు.గతంలో గుడ్ విల్ వసూలు చేసి , ఇప్పుడు గుడ్ విల్ లేకుండా షాపింగ్ రూములు కెటాయించడం సరికాదన్నారు. అలాగే పట్టణంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. మిగిలిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ పొరాళు సురేష్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



### విద్యా మందిరంలో

# ప్రపంచ సైన్స్ దినోత్సవం

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** శనివారం పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ నందు సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యక్షులు పోరాళ్ళు ధనార్జున ప్రధానాచార్యులు రాజేశ్వరి ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ నందు మూడు నాలుగు ఐదు వ తరగతిని విద్యార్థిని విద్యార్థులు వివిధ రకములైన ప్రాజెక్టులు నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా శ్రీ సుధాకర్ సత్యనారాయణ లైన్స్ క్లబ్ కోశాధికారి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించి సైన్స్ ఫైర్ నిర్వహణ గురించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమములో మాతాజీ లో చంద్రకళ అనసూయ మహాదేవి భవాని శృతి పాఠశాల కమిటీ సభ్యులు సాంబమూర్తి తుకారం తదితరులు పాల్గొన్నారు

# పరిగిలో రూ.40 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

### రూ.1.80 కోట్లతో బీసీ విద్యార్థుల వసతి గృహానికి శంకుస్థాపన

### అభివృద్ధిపై వైసీపీ నాయకులకు మంత్రి సవాల్

**పరిగి:** రాష్ట్రంలో అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం పరిగి మండలంలోని కోడిగేనహళ్లి వద్ద రూ. 1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీసీ విద్యార్థుల వసతి గృహానికి ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి కోడిగేనహళ్లి పంచాయితీ కార్యదర్శి అరుణ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### బీసీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీసీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించారని ఆమె ఆరోపించారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గించడం వల్ల వర్గాలు నష్టపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు కట్టుబడి ఉందని, విద్య--ఉపాధి రంగాల్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో మరో 10 గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.రూ.40 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన భారీ మెజార్టీతో అభివృద్ధి వేగవంతమైందని మంత్రి తెలిపారు. మండలంలో రూ.40 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ప్రకటించారు. మధుగిరి -- చెర్లోపల్లి రోడ్డు రూ.82 లక్షలు.మధుగిరి -- మోదా పంచాయతీ : రూ.56 లక్షలు.కేపీ రోడ్డు – కాలువపల్లి : రూ.42



లక్షలు.

**పరిగి–హిందూపూర్ రోడ్ (స్టేట్ బోర్డర్) : రూ.4.11 కోట్లు.**

ఊటుకూరు – ఫైడేటి (ఎర్రగుంట, తిరుమల దేవరపల్లి వయా) : రూ.2.10 కోట్లు. పరిగి – శిరేకొలం రోడ్డు : రూ.3 కోట్లు.హిందూపురం రోడ్ -- ఊటుకూరు : రూ.3.84 కోట్లు సంగమేశ్వరం : రూ.3.20 కోట్లు పరిగి -- శ్రీరంగరాజుపల్లి : రూ.3.20 కోట్లుఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సవాల్ కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలల్లో జరిగిన అభివృద్ధిని, గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనతో పోల్చేందుకు సిద్ధమని మంత్రి పేర్కొన్నారు. పెనుకొండలో అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పెడబల్లిలో వివాహిత బలవన్మరణం



**పుట్టపర్తి రూరల్.మేజర్ న్యూస్** పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని పెడబల్లి గ్రామంలో బోయ చంద్రకళ(22) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి తెలిపిన వివరాల మేరకు పెడబల్లి గ్రామానికి చెందిన బోయ జగదీష్ కు బత్తలపల్లి గ్రామానికి చెందిన చంద్రకళకు నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైందని, వీరిద్దరికీ వర్షిత అను కుమార్తె,మోక్ష అను కుమారుడు ఉన్నారన్నారు.జగదీష్ ఫోటో స్టూడియో నడుపుకొనుచుండగా, చంద్రకళ గోరంట్ల మండలం ఎస్విటి ఎంటర్ప్రైజెస్ నందు హెల్పర్ గా పనిచేస్తుందని తెలిపారు. ఇద్దరికీ మనస్పర్థలు రావడంతో శుక్రవారం రాత్రి తమ ఇంటిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని,చంద్రకళ మరణం పై పుట్టింటి వారికి అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేశారన్నారు. చంద్రకళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి తెలిపారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం బలిజ పేటలో డోర్ నెం. 28-850లో నివాసం ఉంటున్న **ఎ.శివకుమార్** తండ్రి ఎ.సుబ్రమణ్యం పేరు మీద అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామ పంచాయతీలోని సర్వే నెం.137 , ఫ్లాట్ నెం. 9 లో 4 సెంట్ల స్థలం ఉంది. ఈ స్థలం డాక్యుమెంట్ నెం.373/1989 ఆటోలో అనంతపురం రిజిస్టర్ ఆఫీస్ కు వెళుతుండగా పోయినవి. ఈ డ్యాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది సెల్ నెంబరుకు : 9052324035 కు సంప్రదించి అందజేయగలరు.



### అక్రమ గంధపు చెక్కల నిల్వల కోసం అధికారుల విస్తృత తనిఖీలు..



**రొళ్ల మేజర్ న్యూస్:** సంధూర్ నార్త్ రేంజ్,అటవీ శాఖ అధికారుల అభ్యర్థన మేరకు కోర్టు ఆదేశాలనుసారం చట్టబద్ధంగా అమలు చేయుటలో భాగంగా సత్యసాయి జిల్లా రొళ్ల పరిధిలో గల నిషాద ప్రాగ్రేన్సెస్, సెంట్ ఫ్యాక్టరీ నందు అక్రమంగా గంధపు చెక్కల నిల్వ ఉంచినట్టు అటవీ శాఖ అధికారులకు అందిన సమాచారం ఆధారంగా రొళ్ల,పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్,రొళ్ల, తహసిల్దార్,,మండల రెవెన్యూ అధికారి ఇతర సంబంధిత అధికారుల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్టు తెలియజేశారు.

### సివి రామన్‌ను ప్రతి విద్యార్థి

# ఆదర్శంగా తీసుకోవాలి..

**– ప్రిన్సిపాల్ భవాని సుదర్శన్**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే, సైన్స్ ఎంతో దోహదం చేస్తుంది అని అందుకే ప్రతి విద్యార్థి సివి రామన్ ను ఆదర్శంగా తీసుకోవాలని రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో ఉన్న అక్షయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్, ప్రిన్సిపల్ భవాని పేర్కొన్నారు. . శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. సైన్స్ కి సంబంధించిన కృత్యాలు విద్యార్థులు తయారు చేయడం జరిగినది. . పర్యావరణ రహిత పర్యావరణాన్ని రక్షించుకోవడం వంటి అంశాలకు సంబంధించిన నమూనాలను విద్యార్థులు ఎంతో చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన నమూనాలను విద్యార్థుల వీక్షించి ఎంతో ఆనందపడ్డారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుదర్శన్ మాట్లాడుతూ 1928లో ఫిబ్రవరి 28 వ తేదీన సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని భారత దేశంలో ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ విజ్ఞాన దినోత్సవం గా జరుపుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అలాగే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, సైన్స్ పట్ల విద్యార్థులకు అభిరుచిని కలుగజేయడానికి కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ప్రకటన**

శ్రీ గంగా భవాని దేవత దేవాలయం, గంగాదేవి పల్లి గ్రామం,
తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా,

**19.03.2026** వ తేదీ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ గంగా భవాని దేవత దేవాలయం వద్ద వివిధ పనులు అనగా సత్రములకు, గదులకు, సున్నము పూతలు వేయుటకు, ఆలయమునకు పూల డెకరేషన్, క్యూ లైన్ ఏర్పాట్లు, కరెంటు డెకరేషన్, పార్కింగ్ ప్రదేశములను జేసీబీ మిషన్ తో క్లీనింగ్, గుంతలకు మట్టి తోలుట మరియు ఆలయ ప్రాంగణంలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయుట కోసం ఆసక్తి కలవారి నుండి కొటేషన్లు కోరడమైనది. పై పనులు చేయుటకు ఆసక్తి కలవారు తమ కొటేషన్లను ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7రోజుల లోపు దేవస్థాన కార్యాలయము నందు అందజేయగలరు.

ఇట్లు

**సి.రామాంజనేయులు,**

ఆలయ కార్య నిర్వహణ అధికారి,

సెల్ : 9493374914

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము, అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీ!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** మహిళా భద్రతపై అవగాహనఅనంతపురం నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీస్ అధికారి పి. జగదీష్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. మహిళా విభాగ ఉప పోలీస్ అధికారి మహబూబ్ బాషా, నగర ఉప పోలీస్ అధికారి వి. శ్రీనివాసరావు, ఆయుధ దళ ఉప పోలీస్ అధికారి నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి బయలుదేరిన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం కూడలి, సప్తగిరి వృత్తం, సుభాష్ వీధి, గడియార స్తంభం మీదుగా ఎన్టీఆర్ వృత్తం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, సమస్యలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన సహాయ వాణి సేవలు, శక్తి బృందాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచే బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. యువతలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బందితో పాటు శక్తి బృందాలు ర్యాలీలో పాల్గొని మహిళా రక్షణ, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వృత్తాధికారులు, ఉప పరిశీలకులు, మహిళా పోలీస్ సిబ్బంది, శక్తి బృందాలు, అలాగే కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యార్థులు మహిళా హక్కులు, బాలికల విద్య, వేధింపుల నిరోధం వంటి అంశాలపై పలకలు ప్రదర్శించారు. "మహిళను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించడం" అనే నినాదాలతో నగరంలో చైతన్య వాతావరణం నెలకొల్పారు.



## ఖాద్రి నృసింహుని ధ్వజారోహణ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు



**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో రెండో రోజు శనివారం ఆలయంలో అర్చకులు ధ్వజారోహణం గావించి పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయంలో నిత్య కైంకర్యాలు, యాగశాల ప్రవేశం, వస్తుపూజ, వస్తు హోమం, ఆలయ వాస్తుశుద్ధి, గరుడ అంగ హోమం, అకల్మష హోమం, గరుడపట ప్రతిష్ట, హోమ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహాచా ర్యులు ఆధ్వర్యంలో అర్చకులు నిర్వ హించారు. శ్రీవారి ఆలయ మండపం నందు స్వామివారికి సుగంధ పుష్పాలు అరవనాలతో అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం పెద్ద





ఎత్తున భక్తులు తరలివచ్చారు. స్వామివారికి విశేష కంకణ పూజ, బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా పూర్తి కావడానికి ఎలాంటి విఘ్నాలు కలుగకుండా ఉండునట్లు భూసమేతంగా శ్రీవారికి, దేవతలకు, ద్వారపాలక దేవతలకు విశేష పవిత్ర కంకణ ధారణ ఆలయ ప్రధాన అర్చకులచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, కందికుంట యశోదాదేవిలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమాడ వీధుల్లో స్వామి వారిని అందంగా అలంకరించి పల్లకిలో ఆశీనులై భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, సూరి, ఆలయ అర్చకులు, అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## స్పందన భళా..

▸▸ మొదటి పేజీ తరువాయి





ఇప్పటికే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కారణంగా అనంత జిల్లా కాలుష్య కోరల్లో కునారిల్లుతోంది. గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్టుగా బడా సంస్థలు కూడా ఈ విధమైన కాలుష్యానికి తెరలేపితే అనంత పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని డిస్కవర్ అనంతపురం అనిల్ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కి ఫిర్యాదు చేశారు. కేవలం 6 గంటల్లోనే స్పందించిన ఏపీ పిసిబి చైర్మన్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం సంఘటన స్థలానికి చేరుకుంది. ఈ తనిఖీల్లో ప్రతి గుంతలో కనీసం ఐదు లారీల ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టేంత సామర్థ్యం ఉండడం వారిని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విధంగా గుంతల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేసి కాల్చడం వల్ల సమీపంలోని మూడు గ్రామాల్లో నివసిస్తున్న సుమారు 1500 కుటుంబాల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు గుర్తించారు. భూములు కూడా సారాన్ని కోల్పోయి డొల్లగా మారుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. వెంటనే ఏపీ టీసీబీ బృందం ప్లాస్టిక్ వ్యర్థాల దహనాన్ని నిలిపివేసి అన్ని గుంతలను మూసి వేయించింది. అక్కడ పేరుకుపోయిన



వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించి కో ప్రాసెసింగ్ ద్వారా శాస్త్రీయంగా సురక్షితంగా నిర్వీర్యం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అక్రమంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తరలించి వ్యవసాయ భూముల్లో పడేసి కాల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. వ్యవసాయ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యర్థాల డంపింగ్ కేంద్రాలుగా మార్చడానికి అనుమతి లేదని ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఏపీపీసీబీ హెచ్చరించింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన డిస్కవర్ అనిల్ ఫిర్యాదు ద్వారా స్పందించిన చైర్మన్ కృష్ణయ్య దృఢ చిత్తశుద్ధి కారణంగా వెస్ట్ నరసాపురం పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం పంట భూములు పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డాయని స్థానికులు నేటి దినపత్రిక సూర్యకు తెలిపారు.

## పింఛన్ పంపిణి వందశాతం పూర్తి చేయాలి

### – 69వ స్వర్ణ వార్డ్, పరిధిలో గౌరవ గార్డెన్, ఆర్ కే నగర్‌లో పెన్షన్ పంపిణీ చేసిన కమిషనర్ జస్వంత రావు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** అనంతపురం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు సంబంధించి నగరంలోని వివిధ డివిజన్ల పరిధిలో ఉన్న 22,274 (రూ. 9.94 కోట్లు) పింఛన్లను వంద శాతం పంపిణీ చేయాలని స్వర్ణ వార్డు కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు ఆదేశించారు. శనివారం నగరంలోని గౌరవ గార్డెన్ ఆర్కే నగర్ లో పెన్షన్ పంపిణీను పరిశీలించారు. కొందరు లబ్ధిదారులకు, కమిషనర్ పింఛన్ను పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పెన్షన్ సకాలంలో పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారులను తిప్పించుకోకుండా, ప్రేమపూర్వకంగా మాట్లాడుతూ, సాధ్యమైనంత త్వరగా పింఛన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సంబంధిత స్వర్ణ వార్డ్ కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. అదేవిధంగా నోడల్ ఆఫీసర్లు పంపిణీ ఏ విధంగా జరుగుతోందని ఎప్పటికప్పుడు ఆరా తీయాలన్నారు. పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాల అన్న క్యాంటీన్లను పరిశీలించిన కమిషనర్ అన్నా క్యాంటీన్ ద్వారా ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని, కమిషనర్ పేర్కొన్నారు శనివారం నగరంలోని అన్న క్యాంటీన్ లను కమిషనర్



పరిశీలించారు. రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారని పంపిణీ ఏ విధంగా జరుగుతోందని నిర్వాహకులను ఆరా తీశారు. అదేవిధంగా భోజనం బాగుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి సానుకూల సమాధానం రావడంతో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం కోసం వచ్చే ప్రజలతో ప్రేమపూర్వకంగా మాట్లాడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదులు అందితే మాత్రం చర్యలు తప్ప వని, క్యాంటీన్ నిర్వాహకులకు, కమిషనర్ హెచ్చరించారు.

### నగర సుందరీకరణకు పాటుపడదాం

చెత్తను నగరపాలక సంస్థ సిబ్బందికి అందించి నగర సుందరీకరణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కమిషనర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ప్రధాన రోడ్లతో పాటు శివారు ప్రాంతాల్లో, పారిశుద్ధ్యం మెరుగు పనులను పరిశీలించారు. శివారు ప్రాంతాల్లో పలుచోట్ల చెత్త గుట్టలు గుట్టలుగా ఉండటం చూసినా ఆయన.. చెత్తను ఎందుకు తరలించలేదని సిబ్బందిని ఆరా తీశారు. నగరపాలక సంస్థలో పరిధి కాకుండా పంచాయతీ పరిధిలో చెత్త అధికంగా ఉంటుందని ప్రజారోగ్య అధికారులు, కమిషనర్ కు వివరించారు. ఎం హెచ్ ఓ బిఎల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ పని దినాల సంఖ్యను గణనీయంగా పెంచాలి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పని దినాల సంఖ్యను గణనీయంగా పెంచాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం వెబెక్స్ ద్వారా జిల్లాలోని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఒక లక్ష పని దినాలు కల్పించే విధంగా లక్ష్యం పెట్టుకోవాలని, గ్రామపంచాయతీలు, ఆవాస ప్రాంతాలలో కూలీలను సమీకరించి నిర్దేశించిన టార్గెట్ ను ప్రతిమండలం చేరుకోవాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించి, ప్రగతి సాధించని అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఏడాది జిల్లాలో 19,508 కుటుంబాలు వందరోజుల పని పూర్తి చేసుకోగా, ఈ ఏడాది ఆ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్ లో ఉన్న పనులను సత్తువరమే పూర్తి చేసి, నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్సీ సమీక్ష నిర్వహించి వర్క్ క్లోజర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను ఈ సంవత్సరం తప్పనిసరిగా అధిగమించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదిగన పూర్తి చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ క్షేత్రస్థాయిలో ఉన్న పురోగతిని ప్రవేశించాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి విజయ ప్రసాద్, ఎస్సీ మురళి, ఏపీడీలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# బ్లూమూన్‌లో జాతీయ సైన్స్ డే



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని ఎర్రదొడ్డి గంగమ్మ మోరి ఎదురుగా ఉన్న బ్లూమూన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో, భారత ప్రఖ్యాత శాస్త్ర వేత్త సర్ సి వి రామన్ జయంతిని పురస్కరించుకొని శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. నేటి సమాజంలో విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యత ఎంతో కీలకమని, విద్యార్థులు విజ్ఞానం పై ఆసక్తిని పెంపొందించుకోవాలని పాఠశాల యాజమాన్య ప్రతినిధి మంచి శివశంకర్ తెలియజేశారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి వారు చాలా చక్కగా వివరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ సి. మాధవ రెడ్డి, వనిత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కమనీయం..
## స్వామి వారికి కళ్యాణ వేదిక

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ఖాద్రీ లక్ష్మి నరసింహ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు నిర్వహించిన శ్రీవారి కల్యాణోత్సవ మండపాన్ని అందమైన సుగంధ భరితమైన పుష్పాలు.. దేవి ప్రియమైన దీపాల మధ్య అలంకరించిన వేదిక పై శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల విందుగా దర్శించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం జరిగింది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సొంత నిధులతో బెంగళూరుకు చెందిన కళాకారుల చేత కమనీయంగా కళ్యాణ వేదికను తీర్చిదిద్దారు. కర్ణాటక రాష్ట్రం నుంచి తరలించిన వివిధ రకాల పుష్పాలు, మొక్కజొన్న.. ఆపిల్, నారంజ్, పండ్లు,మొగలిరేకులతో కళ్యాణ వేదికను కమనీయంగా తీర్చి దిద్దడం భక్తులను మగ్ధులను చేసి విశేషంగా ఆకర్షించింది.





# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం యందు శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయ శుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిదూప,దీప నైవేద్యాలు సమర్పించి భక్తాదులకు స్వామివారి దర్శన బాగ్యం కలిపించి తీర్ధ ప్రసాదలు అందించారు. ఆలయ ప్రాణశీగాలు శ్రీ రామ నామస్మరణను జపించారు. మండలకేంద్రంలోని గీతామందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.



# టిడిపి కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ప్రమాద బీమా

### ఎమ్మెల్యే కాలవ చేతుల మీదుగా బాధితులకు అందజేత

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** టిడిపికి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన కార్యకర్తల కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమాతో ఆదుకుంది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం రాయదుర్గంలోని క్యాంప్ కార్యాలయంలో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు ప్రమాద బీమా అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని డి. హీరేహాల్ మండలం, ఓబులాపురం గ్రామానికి చెందిన వాసకోటి మంజునాథ్, అదే మండలం కాదలూరుకు చెందిన వన్నూరుస్వామి లు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా పని చేస్తూ మృతి చెందారు. వారి మరణంతో ఆయా కుటుంబాలు మానసికంగా కృంగిపోయాయి. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రమాద బీమా ఆదుకుంది. మంజునాథ్ భార్య నేత్రావతి, వన్నూరుస్వామి భార్య నిర్మలమ్మల అకౌంట్లకు ప్రమాద బీమా డబ్బులు జమ చేయించారు. పార్టీకి ఎంతో సేవ చేసిన వారు కుటుంబాలు ఆత్మస్థైర్యంతో బలపడే వరకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి తలారి గంగాధర, ఓబులాపురం రామకృష్ణ, వెంకటేశులు, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా సామూహిక ఒడి బియ్యం కార్యక్రమం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శనివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ముదిగుబ్బ వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో సుమారు 400 మందికి సంప్రదాయ రీతిలో ఆత్మీయ అభిమానుల మధ్య అత్యంత వైభవంగా సామూహిక ఒడి బియ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగన్మాత ఆదిపరాశక్తి రూపిని, దైవాంశ సంభూతిని అయిన కన్యకా పరమేశ్వరి, కుల గౌరవం, ఆత్మగౌరవం, ప్రజా కంటకుడైన రాజును శిక్షించడానికి ఆత్మార్పణ గావించుకొని ఆర్యవైశ్యుల కుల దేవతగ పూజలు అందుకొంటుందని, అంతటి మహిమాన్విత వాసవీ కన్యకా పరమేశ్వరి జీవిత విశిష్టత గొప్పదనం త్యాగనిరతి అమ్మ వారి మహిమలు, సమాజానికి నిర్దేశించిన సూచనలు, తెలియజేసే అమ్మవారి జీవిత చరిత్ర అందరికీ అందించడానికి, అమ్మవారి విశిష్టత భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి, అమృత కలశం కార్యక్రమం ద్వారా సుమారు 36 వారాలపాటు అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా ఆర్యవైశ్య మహిళలకు సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించి నట్లు నిర్వాహకులు వాసవి మహిళ సంఘం సభ్యులు తెలిపారు. స్థానికంగా గల 100 ఆర్యవైశ్య కుటుంబాలు వారి బంధువులు సుమారు 400 మంది అమృత కులశం కార్యక్రమంలో అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం చేయడం జరిగిందని వారి అందరికీ ఈ సందర్భంగా సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన దుకాణాలను స్వచ్ఛందంగా బందు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చిగతూర్పి గ్రామంలో అశ్వత్థ కట్ట పై నాగదేవతల ప్రతిష్టాపన

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం చిగతూర్పి గ్రామం లో నెలకొన్న పూర్వకాలం నుంచి ఉన్న అశ్వత్థ కట్ట పునర్నిర్మాణం చేబట్టి నాగుల దేవత విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంలో మహిళ లు నాగదేవత లకు విగ్రహానికి కలశం హారతి ఉత్సవంలో మహిళలు పాల్గొని విగ్రహాన్ని ప్రతిష్టాపన కార్యక్రమం లో చేపట్టి న వక్కలిగ సామాజిక వర్గానికి చెందిన మారన్న కుటుంబం శంకరగల్లు జానుకలర్ కుటుంబాలు వక్కలిగ అన్నదమ్ములు గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తాదులు ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు.



# శభాష్ వెంకటేష్...

### బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత్ తరపున పాల్గొన్న బండమీద పల్లి గ్రామానికి చెందిన బోయ వెంకట్ రాముడు కుమారుడు వెంకటేష్ 2026 ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఇండోనేషియా బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ 3-0 తో ఇండోనేషియాను ఓడించి స్వర్ణం సాధించాడు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం తెదేపా నాయకులు బోయ వెంకట్ రాముడు కుమారుడ్ని శభాష్ వెంకటేష్ అని అభినందించి శాలువాతో సత్కరించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి క్రీడల్లో రాణించడం గొప్ప విషయమని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వెంకటేష్ ఆదర్శం అన్నారు అదేవిధంగా విద్యార్థి దశ నుండి వెంకటేష్కు క్రీడల్లో ఉన్న మక్కువను గుర్తించి క్రీడల్లో రానిచడానికి అన్ని రంగాల్లో సహకరించిన తల్లిదండ్రులను కూడా అభినందిస్తున్నట్లు అని తెలిపారు . చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించి తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు . అనంతరం క్రీడాకారుడు వెంకటేష్ మాట్లాడుతూ భారత్ తరపున పోటీల్లో పాల్గొని దేశానికి మంచి పేరు తీసుకు వస్తానని తెలిపారు .



### పాఠశాల అభివృద్ధికి
# పూర్వ విద్యార్థినులు అండ

### రూ.10,000లు విరాళం అందజేత



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల పట్ల పూర్వ విద్యార్థులు తమ కృతజ్ఞతా భావాన్ని చాటుకున్నారు. మాకొడికి పాఠశాల అభివృద్ధి కోసం 2016-2017 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినులు టి దివ్య, నవ్య మరియు ఎం దివ్య శనివారం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఒక చిన్న కార్యక్రమంలో వీరు తాము సేకరించిన రూ.10,000లు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి అందజేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు లేదా విద్యార్థుల అవసరాలకు ఈ మొత్తాన్ని వినియోగించాలని వారు కోరారు.?ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ చదువుకుని ఉన్నత స్థితికి వెళ్లిన తర్వాత కూడా తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకుని, దాని అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని కొనియాడారు. "ప్రస్తుత విద్యార్థులకు వీరి సేవా దృక్పథం ఒక గొప్ప స్ఫూర్తి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది పాల్గొని పూర్వ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.

### గంగాభవాని దేవాలయంలో
# హుండీ లెక్కింపు

### - పెరిగినా ఆదాయం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపంలో వెలిసిన గంగాభవాని దేవాలయంలో శుక్రవారం శాశ్వత హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. హుండీ లెక్కింపులో భాగంగా గత సంవత్సరం రూ. 2,28,284 రాగా ఈ సంవత్సరం 8 నెలల మొత్తం రూ.3,22,086 ఆదాయం వచ్చినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. అలాగే దేవాలయంలో షాపుల నిర్వహణ కోసం జరిగిన వేలంపాట లో గత సంవత్సరం తో పోల్చుకుంటే, ఈ సంవత్సరం ఆదాయం పెరిగినట్లు తెలిపారు. పూజా సామాగ్రి విక్రయముకు గత సంవత్సరం రూ.4 లక్షల 60 వేలు రాగా, ఈ సంవత్సరం 4 లక్షల 61వేలు వచ్చినట్లు తెలిపారు. తలనీలలో ప్రోగులో గతంలో రూ. 1లక్ష 35వేలు రాగా, ప్రస్తుతం రూ. 1లక్ష 36వేలు వచ్చినట్లు తెలిపారు. అలాగే మొదటిసారి నిర్వహించిన బొమ్మలు,గాజులు విక్రయ వేలం రూ. 10 వేలు, ఐస్ క్రీమ్ విక్రమ్ కోసం రూ. 30 వేలు వచ్చినట్లు తెలిపారు. అలాగే సప్లయర్ సామాన్లు, గదులు బాడుగకు ఇచ్చుకొనుట హక్కు గత సంవత్సరం రూ. 4 లక్షల72 వేలు రాగా, ప్రస్తుతం సంవత్సరం రూ. 4 లక్షల72 వేలు వచ్చినట్లు తెలిపారు.అలాగే హోటల్ నిర్వహణ వేలం కోసం గతం సంవత్సరం రూ. 1లక్ష 95వేలు జరిగింది. ప్రస్తుతం ఈ సంవత్సరం హోటల్ నిర్వహణ కోసం వేలం పాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ అంశాన్ని వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. మొత్తం మీద గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఆదాయం అదనంగా సమకూరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారి ఎం వన్నూరు స్వామి, ఆలయ అధికారి సి. రామాంజనేయులు, ఆలయ చైర్మన్ వి. రామసుబ్బారెడ్డి, సభ్యులు, గ్రామ పెద్దలు జయరామిరెడ్డి,భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది రవీంద్ర, మరియు వేలంపాట దారులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసేవారి ప్రవర్తన ఎలా ఉంది?



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతినెల పింఛన్లు పంపిణీ చేస్తున్న వారి ప్రవర్తన ఎలా ఉంది అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పలువురు లబ్ధిదారులను ప్రశ్నించారు. శనివారం పుట్టపర్తి మండలంలోని కప్పలబండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లను ఏకిల నారాయణప్ప,తలారి లక్ష్మీ, ఎరికల నారాయణ తదితరులకు 4000 పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ సక్రమంగా అందుతుందా లేదా ,సమస్యలు ఏమైనా ఉన్నాయా,పింఛన్ పంపిణీ నిమిత్తం వచ్చిన వారి ప్రవర్తన ఎలా ఉంది,గౌరవంగా మాట్లాడుతున్నారా అని లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నరసయ్య, తహసిల్దార్ కల్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి,సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం రైల్వే స్టేషన్‌లో
# కుక్కల దళంతో విస్తృత తనిఖీలు

### రైలు మార్గం ద్వారా మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన నిఘా



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి పి. జగదీష్ ఆదేశాల మేరకు తెల్లవారుజామున నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి సోదాలు చేపట్టారు. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి వచ్చే రైళ్లలో ప్రత్యేక దృష్టి సారించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం, పార్శిల్ కార్యాలయం, ప్రయాణికుల సామాను తదితర ప్రాంతాలను కుక్కల దళం సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. త్రీటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో, ఉప ఇన్‌స్పెక్టర్ శరత్చంద్ర ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు కొనసాగించారు. మత్తు పదార్థాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన "టైగర్" అనే జాగిలం సహాయంతో రైళ్ల బోగీలు, ప్రయాణికుల సంచులు, అనుమానాస్పద వ్యక్తుల వద్ద సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి బెంగళూరుకు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లలో ఈ సోదాలు సాగాయి.సాధారణ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. గంజాయి, అక్రమ మద్యం మరియు ఇతర నిషేధిత పదార్థాల రవాణా జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యంగా వెల్లడించారు.

# జ్ఞాన సముపార్జన జాతీయ విజ్ఞాన దినోత్సవం



### విద్యార్థుల ప్రతిభ బయటకు తీయడమే లక్ష్యం - కరస్పాండెంట్ ప్రసాద్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో క్రీస్తు జ్యోతి పాఠశాలలో ప్రతి విద్యార్థిలోని ప్రతిభ బయటకు తీయడమే లక్ష్యం అని పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ అన్నారు. క్రీస్తుజ్యోతి పాఠశాల యాజమాన్యం సోమందేపల్లిలో శనివారం క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. రకరకాల 520 మోడల్ ప్రాజెక్టను విద్యార్థులు ప్రదర్శనలో పెట్టి, అక్కడకి వచ్చిన తల్లిదండ్రులకు, ఇతర పాఠశాల విద్యార్థులకు, మీడియా వారికి ఆ ప్రాజెక్ట్ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ ప్రిన్సిపల్, ప్రసాద్, ఎండి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండి మన భారత దేశం గురించి వివరించాలని, సైన్స్ గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కళా నైపుణ్యం దాగి ఉంటుందని, దానిని బయటకు తీసి వారి ప్రతిభను ప్రపంచానికి చూపించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై దృష్టి పెట్టి, వారిలో ఏ ప్రతిభ ఉందో, వారు దేని మీద ఆసక్తిగా ఉన్నారో గ్రహించాలన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ నిర్వహణలో విద్యార్థులు తమ ప్రాజెక్ట్ గురించి చూపరులకు వివరించడంతో వారిలోని భయం, టెన్షన్ పోతాయాన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ హరినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు రఘునాథ్, వినోద్ కుమార్, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు..

గ్రామ గ్రామానికి ప్రత్యేక ప్రణాళిక..
కూటమి శ్రేణులను కలుపుకుంటూ..

ప్రజలతో మమేకమవుతూ..
కోట్లాది అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్నాం..

అభివృద్ధిని చూసి ఓర్వలేక రంగయ్య
అక్కసు వెళ్ళగకుతున్నారు..

ఎమ్మెల్యే సురేంద్రబాబును పింఛన్ల పంపిణీలో
ఆప్యాయంగా పలకరించిన అవ్వా తాతలు..

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం నియోజకవర్గం లో సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో గ్రామ గ్రామానికి ప్రత్యేక ప్రణాళిక ఉంది. ఇప్పటికే కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు నాంది పలికాం. కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. వీటన్నిటిని చూసి జీర్ణించుకోలేక.. ఇక



తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదన్న అక్కస్సుతోనే ప్రతిపక్ష నాయకులు తలారి రంగయ్య అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు తూర్పారబట్టారు. శనివారం ఎమ్మెల్యే సురేంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 18వ వార్డులో ఒకరోజు ముందుగానే అవ్వ తాతలకు సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే ఎన్నో ఏళ్లుగా కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు ఆర్ అండ్ బీ అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ.. మాజీ ఎంపీ రంగయ్య ఇక్కడ నుంచి మరో చోటకు వెళ్లి మీడియా సమావేశం పెట్టి రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్యాయం చెసారు అని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ ప్రభుత్వంలో పర్యావరణ అనుమతులు కూడా తీసుకోకుండా మట్టి పనులు చేసి మాత్రం చేసి 800 కోట్లు కొల్లగొట్టారని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలు ఫైన్ వేస్తే ఆ డబ్బును కూటమి ప్రభుత్వం 25 కోట్లు చెల్లించిందని తెలిపారు. కన్నెపల్లి వద్ద బ్రిడ్జి నిర్మానికి ఎన్నికల సమయంలో అప్పటి ఎంపీగా ఉన్న రంగయ్య బ్రిడ్జి మంజూరైందని టెంకాయ కొట్టి వెళ్లారని మరి మంజూరైన బ్రిడ్జికి అగ్రిమెంట్ చేయించలేదు, టెండర్లు ఎందుకు పిలవలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ముఖ్యంగా బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడం, కళ్యాణదుర్గం ప్రాంతంలో కేవలం 114 చెరువులే కాదు మొత్తం 143 చెరువులకు నీళ్లు ఇవ్వడం కోసం, కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్, శెట్టూరు మండలం యాటకల్లు వద్ద మరొక రిజర్వాయర్ నిర్మాణం కోసం, అలాగే మరిన్ని రోడ్లు, హాస్పిటల్ కావాలని ముఖ్యమంత్రి వద్ద అనంతపురం జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడనున్నామని తెలిపారు.



# స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళ్తున్నాం..

**లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**అబద్ధాలు చెప్పడం, అసత్యాలు ప్రచారం చేయడంలో జగన్మోహన్ రెడ్డికి గోల్డ్ మెడల్ ఇవ్వచ్చు**

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి, మేజర్ న్యూస్:** దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందనిఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు నందు ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని 20 నెలల కూటమిపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి నేరుగా చేరాలన్న స్పష్టమైన లక్ష్యంతో లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎప్పుడు పింఛన్ వస్తుందో తెలిసేది కాదని, పైగా వాలంటీర్ లేకపోతే పింఛన్లు పంపిణీ చేయలేమని పేర్కొన్నారని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీని పంపిణీ చేయడం జరుగుతుందని..ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఒకటో తేదీ 10 గంటల లోపే 100% పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డికి అబద్దాలు చెప్పడంలోనూ అసత్యాలను ప్రచారం చేయడంలోనూ గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తి చేయడం, నిధుల కేటాయించడంలో దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని అందుకు నిదర్శనమే గత,ఈ బడ్జెట్ లు దర్పణం పడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగన్ రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కెసిఆర్ తో కలిసి కుట్రలు పన్నారని పైగా ముఖ్యమంత్రి చంద్రబాబు పై అసత్యాలు ప్రచారం చేశారని విమర్శించారు. కానీ చంద్ర బాబు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా ఉద్యానవన, వ్యవసాయ పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు బాహా వుద్దీన్, రిజ్వాన్, మౌలాలి, సమీవుల్లా, దిల్దార్, అతావుల్లా, చాంద్ బాషా, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలను ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ పరిశీలించి వారు చేసిన ప్రాజెక్టు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని పేర్కొన్నారు. భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నా రని గుర్తు చేశారు. ఈ విజయాన్ని గౌరవించడానికి, శాస్త్రీయ అవగాహనను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం 1986లో ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన గేయాలు, నృత్యాలు, డ్రామా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ గోళ్ళ బాధన్న మనవడు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి రమేష్ ల కుమారుడ యోగేశ్వర్ నాయుడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 2వ ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు శనివారం ప్రజావేదికలో చిన్నారిని అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యలు అభ్యశించి తల్లిదండ్రులుకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పరిటాల శ్రీరామ్‌ను కలిసిన తాడిమర్రి పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల పీఏసీఎస్ డైరెక్టర్‌గా నియమితులైన మరవపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ శనివారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సహకార రంగ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. లక్ష్మీనారాయణ ఇటీవల తాడిమర్రి మండల పీఏసీఎస్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. నియామకం అనంతరం మొదటిసారిగా పరిటాల శ్రీరామ్ ని కలవడం విశేషం. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆశీస్సులు పొందారు.సమావేశంలో తాడిమర్రి మండల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న పంట రుణాల సమస్యలు, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, రైతులకు సమయానికి రుణాలు అందేలా చర్యలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు పీఏసీఎస్ ద్వారా మరింత సౌకర్యాలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని లక్ష్మీనారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా చేరవేయడంలో పీఏసీఎస్ డైరెక్టర్ల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. తాడిమర్రి మండలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, పీఏసీఎస్‌ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కుచి రాము, పీఏసీఎస్ ప్రసిడెంట్ వడ్డీ శ్రీనివాస రెడ్డి మండల నాయకులు హర్ష వర్ధన్ , ఎల్లప్ప , రైతు ప్రతినిధులు, సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## హాకీ టోర్నమెంటులో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన చిచ్చరపిడుగు..



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి ప్రభుత్వ బడిలో చదువుతున్న అండర్ 10 హాకీ వైస్ కెప్టెన్ ..యువన్ క్రిష్ భారత జాతీయ క్రీడ అయినటువంటి హాకీ పై మక్కువతో అత్యుత్తమ ప్రదర్శనను కనబరచడంతో కళ్యాణదుర్గం జట్టు తరఫున అండర్ టెన్ విభాగంలో జరిగిన టోర్నమెంట్లో ప్రథమ బహుమతి సాధించేందుకు అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన గొంచిరెడ్డిపల్లి ప్రభుత్వ బడిలో చదువుతున్న విద్యార్థి యువన్ ను.. ప్రధానోపాధ్యాయులు నారాయణ రామాంజనేయులు ఉపాధ్యాయినీలు వరలక్ష్మి, జయంతి ,కామాక్షి శ్రీలక్ష్మి భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రతిభను కనబరిచి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని యువన్ ను అభినందించారు.

## షిర్డీ సాయి పాఠశాల లో సైన్స్ డే

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అడపాల వీధిలో ఉన్న శ్రీ షిర్డీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం నేషనల్ సైన్స్ డే, సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని అకడమిక్ డైరెక్టర్ పసుపులేటి సూర్య తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రసాయన శాస్త్ర అధ్యాపకుడు జెవిరమణ, విశ్రాంత ప్రధాన చార్యులు చెరువు రాజ గోపాల్ రెడ్డి, శ్రీ షిర్డీసాయి స్కూల్ చైర్మన్ పసుపులేటి సురేష్ కుమార్ లు హాజరయ్యారు. సైన్స్ నమూనాలను తిల కించి పిల్లల యొక్క సృజనాత్మకత ను అభినందించారు. వీటిలో ముఖ్యంగా హైలెట్ గా పిరియాడిక్ టేబుల్ ఎలిమెంట్స్ ఎలక్ట్రిక్ సైరన్,కిడ్నీ ఫంక్షనింగ్, న్యూటన్ 3 ఆర్ డి లా బాటిల్ రాకెట్, హార్ట్ ఫంక్షనింగ్ , వాటర్ పురిఫికేషన్, వేస్ట్ వాటర్ రిసైక్లింగ్ , హ్యూమన్ బాడీ పార్ట్స్ నేల మీద ముగ్గులు, రామన్ ఎఫెక్ట్ ఎక్సప్లనేషన్ లు విద్యార్థులు ప్రదర్శించిన ఛార్ట్స్ చెప్పిన తీరు ముఖ్య అతిథులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## హంద్రీనీవా కాలవలో ఇద్దరి మృతదేహాలు లభ్యం

**ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలపరిధి లోని గుంటిపల్లి సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా సుజల స్రవంతి కాలవలో గుర్తుతెలియని ఒక పురుషుడు, ఒక మహిళ మృతదేహాలు శనివారం కొట్టుకొచ్చాయి. స్థానికుల సమాచారం మేరకు కొత్తచెరువు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుల వయస్సు సుమారు 60 నుండి 65 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఇద్దరూ చామనఛాయ రంగు కలిగి ఉన్నారు. పురుషుడు బట్టతల కలిగి ఉన్నాడనీ, తెల్లటి షర్టు, తెల్లటి బనీను మరియు ఎర్రటి నిక్కరు ధరించి ఉన్నాడనీ, మహిళ ఆకుపచ్చ రంగు చీర, ఆకుపచ్చ రంగులో తెల్లటి చారలు కలిగిన జాకెట్ ధరించి ఉందనీ ఈ వ్యక్తుల గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా ఆచూకీ దొరికినా వెంటనే సంప్రదించాలని కొత్తచెరువు ఇన్‌స్పెక్టర్ జి. మారుతి శంకర్ కోరారు. సమాచారం ఉన్న వారు ఈ 9440796838 నంబర్‌కు ఫోన్ చేయవచ్చునని సీఐ మారుతీ శంకర్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను శనివారం సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేశారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండలకేంద్రంలో ఎంపీడీవో రామకృష్ణ , నాయకులు అక్రమ భాష, దొనకొండ ఆనంద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే లబ్ధిదారులకు వారు సైతం పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఉప్పరపల్లిలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం స్వయంగా పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, మార్చి నెల ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 28వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో జూటూరు పెద్దక్క అనే డయాలసిస్ లబ్ధిదారురాలికి పెన్షన్ కింద 10 వేల రూపాయలను, బండి రోగప్ప అని లబ్ధిదారుడికి వృద్ధాప్య పెన్షన్ 4,000, బండి లక్ష్మీదేవి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, పి.సింహకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, జూటూరు కొండమ్మకి వితంతు పెన్షన్ 4 వేల రూపాయలను, కుమ్మర బాలాంజనేయులు అనే లబ్ధిదారుడికి వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ అందజేయడం పట్ల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, శ్రీధర్ రావు, గ్రామ సర్పంచ్ సావిత్రి, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, ఆర్ఐ సందీప్, మండల సర్వేయర్ రఘు, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలు, నరేష్, శివ, కొండన్న తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# అభివృద్ధిలో భాగస్వామి కావడం నా అదృష్టం

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలో శనివారం ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారు నాయకులతో కలిసి ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణదుర్గం నుండి బొమ్మగానపల్లి తారు రోడ్డు 3. 5 కోటతో మంజూరైన రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ ప్రాంతానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు వచ్చారు, చూసారు, చెప్పారు వెళ్లారు అంతే తప్ప ఏ ఒక్కరు కూడా ప్రధాన రహదారులు కూడా వేయకుండా, కమీషన్ల కోసం పనిచేశారు తప్ప అభివృద్ధి చేయాలన్న తపనతో ఒక్కరు కూడా పనిచేయలేదు..ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించిన అమిలినేని సురేంద్ర బాబు గెలిచిన తరవాత ప్రతి గ్రామానికి రోడ్లు వేసి చూపిస్తాను అని చెప్పారు..చెప్పిన మాట ప్రకారం గ్రామాలకు రోడ్ల కోసం అహర్నిశలు కృషి చేసి ఇప్పటికే రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. ఎన్నో ఏళు ్గా కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు ఆర్ అండ్ బీ అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమి చేయడం జరిగింది.. పేదలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే లబ్దిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లను ఒక పండుగలాగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శనివారం మున్సిపాలిటీ 18వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భద్రత భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ కన్నెపల్లి వద్ద బ్రిడ్జి నిర్మానికి ఎన్నికల సమయంలో అప్పటి ఎంపీగా ఉన్న రంగయ్య బ్రిడ్జి మంజూరైంది అని టెంకాయ కొట్టి వెళ్లారని మరి మంజూరైన బ్రిడ్జికి అగ్రిమెంట్ అందుకు చేయించలేదు, టెండర్లు ఎందుకు పిలవలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు..కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ముఖ్యంగా బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడం, కళ్యాణదుర్గం ప్రాంతంలో కేవలం 114 చెరువులే కాదు మొత్తం 143 చెరువులకు నీళ్లు ఇవ్వడం కోసం, కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్, శెట్టూరు మండలం యాటకల్లు వద్ద మరొక రిజర్వాయర్ నిర్మాణం కోసం, అలాగే మరిన్ని రోడ్లు, హాస్పిటల్ కావాలని ముఖ్యమంత్రి వద్ద అనంతపురం జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడనున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎస్ఎస్ఏ మెంటర్

## దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించిన తల్లిదండ్రులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విద్యార్థుల కెరీర్ కు మార్గదర్శం చేయాల్సిన గురువు స్థానంలో ఉన్న వ్యక్తి దుర్మార్గంగా ప్రవర్తించాడు. చిన్నారులను కన్న కూతుళ్లుగా చూసుకోవాల్సింది పోయి అసభ్యకరంగా వ్యవహరించాడు. వాడి దుర్మార్గాన్ని పసిగట్టిన చిన్నారులు తల్లిదండ్రులకు తెలిపారు. ఇంకేముంది విద్యార్థుల తల్లిదండ్రులు మూకుమ్మడిగా వెళ్లి విద్యార్థినుల పట్ల కీచకంగా వ్యవహరించిన కామాంధుడికి దేహశుద్ధి చేశారు. ఈ ఘటన రాయదుర్గం పట్టణంలోని అభ్యుదయ మున్సిపల్ పాఠశాలలో చోటు చేసుకుంది. విద్యార్థుల కెరీర్ మెరుగు పరిచేందుకై గైడెన్స్ ఇవ్వడానికి ఎస్ఎస్ఏ మెంటర్గ గా నిరంజన్ ను నియమించింది. విద్యార్థుల కెరీర్ మెరుగుపరచాల్సిన ఇతగాడు విద్యార్థినుల జీవితాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడు. చిన్నారులపై అసభ్యకరంగా వ్యవహరించడం, బ్యాడ్ టచ్ చేయడం ఆరంభించాడు. ఆ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు గత వారం రోజులుగా గమనిస్తూ వచ్చారు. ఇక భరించలేక శనివారం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు వెళ్లి దే హశుద్ధి చేశారు. ప్రధానోపాధ్యాయులతో కలిసి పోలీసులకు పిర్యాదు చేసి, అపర కీచకుడిని అప్పగించారు. ఇలాంటి దుర్మార్గుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, బ్యాడ్ టచ్ చేసినట్లు మీకు అనిపిస్తే తల్లిదండ్రులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని వారు సూచించారు.

# అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**రాప్తాడు రాప్తాడులో సామాజిక తనిఖీ సమావేశం**

**రూ. 26 లక్షల పనులపై రీ-ఎంక్వయిరీ కి ఆదేశం**

**రూ. 34 వేలు రికవరీ చేయాలి**

**రూ. 36 వేలు జరిమానా**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులను సకాలంలో కూలీలకు కల్పించి అర్హులందరికీ ఉపాధి హామీ పనులు బిల్లులు మంజూరు చేయాలని డ్వామా పీడీ సలీం సిబ్బందికి ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన 19వ సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో 16 పంచాయతీల్లో రూ.16 కోట్ల 22 లక్షల 57 వేల 425 విలువ గల పనులు చేపట్టారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ ఇతర శాఖల ద్వారా రూ. 16 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు రికార్డులు చూపుతున్నా... క్షేత్రస్థాయిలో మాస్టర్ వెరిఫికేషన్ లో సిబ్బంది విఫలమయ్యారని పిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ డ్యాములలో పూడిక తీయకుండా కేవలం గడ్డిని మాత్రమే తొలగించడం, పండ్ల తోటల పెంపకం పేరుతో మొక్కలు నాటకుండానే నిధులు స్వాహా చేయడం వంటి అక్రమాలకు సామాజిక తనిఖీ బృందం వెలుగులోకి తెచ్చింది. దీనిపై స్పందించిన పిడి... సుమారు రూ.26,39,717 విలువైన పనులపై రీ-ఎంక్వయిరీ ఆదేశించారు. అలాగే బాధ్యుల నుంచి రూ. 34,842 రికవరీ చేయాలని, రూ.36 వేలు జరిమానా విధించాలని ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి జల్లా శ్రీనివాసులు, వాటర్ షెడ్ అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, నీలకంఠ, ఏపీవో సావిత్రి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మండల ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నిక

## అంజన్ రెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయం లో మండల ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి తెలిపారు. బిజెపి పార్టీ పటిష్టత, పార్టీ ఆశయాల సాధన, ఓబిసి హక్కుల పరిరక్షణ నిమిత్తం రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి జిల్లా అధ్య క్షుడు జిఎం శేఖర్ సూచనల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, జిల్లా అధ్యక్షులు అనిల్ సమక్షంలో నూతన మండల ఓబీసీ మోర్చా కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు అంజన్ రెడ్డి తెలిపారు.

# ఒకరోజు ముందుగానే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

## 32వ వార్డు టీడీపీ నాయకులు తలారి రమేష్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను పంపిణీ చేసినట్లు 32వ వార్డు టీడీపీ నాయకులు తలారి రమేష్ తెలిపారు. శనివారం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో కూటమి నేతలతో యువత కోరుతున్నారని వార్డు పరిధిలోని సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా తలారి రమేష్ మాట్లాడుతూ... "వృద్ధులు, వితంతువులు, మరియు వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా మా ప్రభుత్వం పనిచేస్తోంది. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో, లబ్ధిదారులకు నగదు ఇబ్బంది లేకుండా ముందురోజే పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టాం. సచివాలయ సిబ్బంది మరియు పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ప్రతి ఇంటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. తమ ముంగిటకే వచ్చి పింఛన్ అందించినందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కేతినేని రాజు, ఎణూ నాయకులు బాల నాగరాజు, కేతినేని ఆదినారాయణ,రాము, విజయ్, నాగేంద్ర, నారాయణస్వామి,నీలురి చలపతి,కప్పల సుధాకర టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్, భరోసా సామజిక భద్రత పింఛన్లు ఒకరోజు ముందుగానే



అందించి లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపింది.పంపిణీలో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల మెలవాయి,జక్కేపల్లి,గ్రామాలలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ల ఆదేశాల మేరకు కుంచిటిగ,వక్కలిగ,చైర్మన్,ఎన్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందింవడం జరిగినది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. కష్టకాలంలో ఎన్నో సమస్యలతో సతమత మవుతు బ్రతుకు భారమై జీవనం సాగిస్తున్న మాకు ప్రతినెల ఇచ్చిన మాట ప్రకారం భరోసా పింఛన్,అందించి మమ్మల్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్,కు,మడకశిర,ఎమ్మెల్యే రాజుకు మాజీ ఎమ్మెల్సీ,గుండుమల తిప్పేస్వామి,కి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాధా లు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ,వక్కలిగ,కార్పొరేషన్ చైర్మన్,ఎన్ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, తెదేపా స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ మంత్రి...

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. శనివారం పుట్టపర్తిలో 20 మంది లబ్ధిదారులకు 15 లక్షల విలువ గల చెక్కులను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు నియోజకవర్గంలోని 312 మంది లబ్ధిదారులకు 3.10 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. వివిధ రకాల వ్యాధులు, ప్రమాదాల వారిని పడి చికిత్సలు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వీటిని అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ నందు ఘనం గా జాతీయ సైన్స్ ఫెయిర్ డే

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ డే నిర్వహించడం జరిగింది. శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థ అధినేత మొమిన్ సలీం భాష మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులను సైన్స్ సబ్జెక్టులో వాస్తవానికి ప్రతీకాని ప్రతి విద్యార్థి కూడా తమ విద్యార్థి దశలోనే సృజనాత్మకతను పెంచుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో సాంకేతిక ద్వారా దేశ పురోభివృద్ధి జరుగుతుందని, అదేవిధంగా ఈనాటి చిన్న సైంటిస్టులు రేపటి భావితరాల పెద్ద పెద్ద సైంటిస్టులని ఆయన పిల్లలు ఉద్దేశించి తెలియజేశారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యాధునిక విషయాలు సంపూర్ణ మైన జ్ఞానం సంపాదించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొని రావాలని ఆయన తెలియజేశారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన నమూనా ప్రాజెక్టు లను చూసి పాఠశాల లోని ఉన్న మిగతా విద్యార్థులు వాటి మీద మరింత ఆసక్తిని పెంపొందించుకోవాలని సలీం భాషా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చేసిన నమూనాలను మిగతా విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ డే సంబరాలు

**గాండ్ల పెంట, మేజర్ న్యూస్:** పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల కటారుపల్లిలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో ఈ కాంప్లెక్స్ పరిధిలోని 25 పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన టువంటి సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శన జరిగింది. మండల విద్యాధికారి శ్రీకృష్ణ నాయక్, శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించిన. తర్వాత మండల స్థాయి నుంచి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభ రెడ్డి, నరేంద్ర రెడ్డి, ఇతర అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలువురు విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు బహుకరించి అభినందనలు తెలియజేశారు.



# నారాయణ పాఠశాల లో సైన్స్ డే

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో రెండో రోజు సైన్స్ ఎక్స్పో ప్రాజెక్ట్ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం లో అభ్యాస ప్రక్రియ శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ అభ్యాస ప్రక్రియల నమూనాలను స్వయంగా తయారుచేసుకుని వారి తల్లిదండ్రులు, తోటి విద్యార్థుల సమక్షంలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. నారాయణ పాఠశాలల ఏజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. పాఠశాలల క్లస్టర్ ప్రిన్సిపాల్ పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ మాట్లాడుతూ నేటి విద్యా రంగంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా నారాయణ పాఠశాలలు ముందుంటాయని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ అభ్యాస ప్రక్రియను తయారుచేసిన ప్రదర్శించి, వ్యాఖ్యానించిన విద్యార్థి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల అకడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం ఇంచార్జ్ రెడ్డి హరిత, వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ నియామత్, ఈ కిడ్జి వైస్ ప్రిన్సిపాల్ హరిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుంది..

## సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏర్పడినప్పటి నుంచి ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తోంది అని రామగిరి మండల సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండల కేంద్రంలో ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేయడం జరిగింది. ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేయడం పట్ల ప్రజలు, వృద్ధులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పౌర హక్కులను వినియోగించుకోవాలి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగిం చుకోవాలని తాసిల్దార్ రవినాయక్ తెలిపారు. మండలపరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ కాలనీవాసులతో సమావేశం నిర్వహించి, పౌర హక్కులపై అవగాహన కల్పించారు. తాసిల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ గ్రామంలో అంటరానితన నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. కాలనీలో ప్రముఖంగా మరుగుదొడ్ల సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరగా సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లి అతిత్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, ఏఎస్ఐ రమణ, వీఆర్వో శ్రీనివాసులు, వీఆర్ఏలు పతి, శ్రీనివాసులు, మారుతి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నేతకు ఆర్థిక సాయం అందించిన రామగిరి టిడిపి నాయకులు..

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రియతమ నేత రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని పేరూరు పంచాయతీ ఏడుగురాలపల్లి గ్రామంలో గత వారం రోజులు క్రితం తెలుగుదేశం సోషల్ మీడియా యాక్టివ్ పర్సన్ బంది మధుసూదన్ తండ్రి బంది రామాంజనేయులు చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రామగిరి మండల టిడిపి నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసానిస్తూ పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అన్నం సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు , టిడిపి యువ నాయకులు శ్రీధర్ నాయుడు, బాసి రామాంజనేయులు, చిత్తరంజన్, వడ్డే సుబ్బు, శ్రీనివాసులు, పవన్ రాజ్, వెంకట్రాంరెడ్డీ స్థానిక ముఖ్య నేతలు తదితరులు వెళ్లి పరామర్శించడం జరిగింది.

# ఉషోదయ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### నూతన ప్రయోగాల వైపు విద్యార్థులు

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్తపేట ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్





చాంద్ భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ దినోత్సవానికి మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, పాఠశాల డైరెక్టర్లు కోల ప్రభాకర్ డాక్టర్ బీవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులందరూ దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తన సృజనాత్మకతతో వివిధ రూపాలలో తమ సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి కొత్త కొత్త ప్రయోగాలు నిర్వహించారు. మీరు చేపట్టిన ఈ సైన్సు ప్రయోగాలు అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలువురు ఉపాధ్యాయుల సహాయ సహకారాలతోనే ఉషోదయ పాఠశాలను ప్రయోగాల పాఠశాలగా మార్చగలిగామని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రయోగాలను పట్టణానికి చెందిన పలు వురు సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి నాగభూషణం మరియు ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకరోజు ముందే పంపిణీ

### - పాల్గొన్న హరీష్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి జరుగుతోందని ఆయన తెలిపారు. సెలవు దినం కారణంగా ముందస్తు పంపిణీ మార్చి 1 ఆదివారం సెలవు దినం కావడంతో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేపట్టినట్లు హరీష్ బాబు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలోని 8వ వార్డు కేశవనగర్‌లో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. మొదటగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం పట్టణం 8వ వార్డు కేశవనగర్‌కు చెందిన 13 ఏళ్ల కిడ్నీ వ్యాధిగ్రస్తుడు ఉదయ్ కుమార్‌కు మంజూరైన ₹10,000 పెన్షన్‌ను హరీష్ బాబు స్వయంగా అందజేశారు. తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి పెన్షన్ మంజూరు చేయించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చిన్నారి వైద్య చికిత్సకు ఆర్థికంగా ఉపశమనం కలిగించే ఈ సహాయం కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చిందని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. మంత్రి గారి మానవత్వం, సున్నితమైన స్పందనకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేశవనగర్ ప్రాంతంలోని ఇతర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన పరిస్థితులు గురించి హరీష్ బాబు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.



## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా బాధితులకు ప్రమాద బీమా చెక్కులు అందజేత



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తెదేపా కు చెందిన రెండు కుటుంబాలకు పార్టీ ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.. తెదేపా పార్టీకి అండగా ఉంటూ కష్టపడి పని చేసిన కార్యకర్తల కుటుంబానికి ప్రమాద బీమా తో కొండంత అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.. శనివారం రాయదుర్గం పట్టణంలోనే తెదేపా క్యాంపు కార్యాలయంలో ఒక్కో కుటుంబానికి 5 లక్షలు చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల ఎమ్మెల్యే కాలవ బాధిత కుటుంబ సభ్యులకు అందజేస్తారు... మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన వసకోటి మంజునాథ్, కాదలూరు కు చెందిన వన్నూరు స్వామి భార్య నిర్మలమ్మకు తమ అకౌంట్లో ప్రమాద బీమా డబ్బులు జమ చేయించారు... ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్, దొడగట్ట రామాంజనేయులు, ఓబులాపురం తాయప్ప, వెంకటేశులు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు....

# సంక్షేమంలో రాజీ లేదు.. గడువుకంటే ముందే పెన్షన్

సంక్షేమమే లక్ష్యండ మాట కాదు, చేతల్లో చూపించిన టీడీపీ
కృష్ణాపురంలో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పంపిణీ
ఇంటింటికీ భరోసాడ పెన్షన్ ఆలస్యం అయితే చర్యలు తప్పవు.. ఎమ్మెల్యే
గ్రామస్థులతో మమేకమై సమస్యలు తెలుసుకున్న నాయకులు
సంక్షేమంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఏ.డి.సి.సి చైర్మన్

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం ద్వారా లబ్ధిదారులకు ఉపశమనం కలిగించారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఏ.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు స్వయంగా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ...తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం సంక్షేమాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపిస్తోంది. పేద, బలహీన వర్గాల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే పథకాలు సమయానికి అందాలి. వృద్ధులు పెన్షన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండకూడదు. అందుకే ఒకరోజు ముందుగానే పంపిణీ చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఎక్కడైనా ఆలస్యం, నిర్లక్ష్యం జరిగితే కఠినంగా వ్యవహరిస్తాం," అని స్పష్టం చేశారు.



అదేవిధంగా ఆమె ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజలకు భరోసా కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా, పారదర్శకంగా లబ్ధి చేకూరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఏ.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ... "టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాజీ పడదు. ప్రజల డబ్బు ప్రజలకే చేరాలి. గ్రామ స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులను కట్టడి చేస్తాం. సంక్షేమ పథకాలు రాజకీయ ప్రయోజనాల కోసం కాదు, ప్రజల అభ్యున్నతికి. ప్రతి లబ్ధిదారుడు సకాలంలో, గౌరవంగా పెన్షన్ అందుకోవడం మా బాధ్యత," అని ఘాటుగా పేర్కొన్నారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు మాట్లాడుతూ, ఒకరోజు ముందుగానే పెన్షన్ అందడం వల్ల ఔషధాలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడానికి ఎంతో సహాయపడిందని తెలిపారు. ప్రభుత్వం తమ గురించి ఆలోచించి ముందస్తుగా పంపిణీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ గేట్ కృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి చల్లా నాగరాజ స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సైన్స్ ఫేర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకత పెంపొందించడానికి, సైన్స్ పట్ల ఆసక్తి, సామర్థ్యాల పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్రప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని విశ్వ భారతి పాఠశాల చైర్మన్ సింగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించి, వాటి వినియోగం, ఉపయోగాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన నమూనాలు పలువురిని ఆకర్షించాయి. అనంతమైన విజ్ఞాన శాస్త్రం నిరంతరం నూతన ఆవిష్కరణలకు నిలయమని ప్రపంచ మానవాళి భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగాల అని సింగారెడ్డి తెలిపారు. నమూనాల రూపకల్పనలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

# క్రమశిక్షణ గల విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

### – భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సరస్వతి పూజ
### – హాజరైన హరీష్ బాబు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యా, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, విద్య మనిషి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తి అని పేర్కొన్నారు.



క్రమశిక్షణ, పట్టుదల, విలువలతో చదువులో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతాభావం పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే, ఆయన స్వయంగా గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సంస్కృతి సేవా సమితి ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు 1000 సైకిల్ పంపిణీ చేయగా మరో వెయ్యి త్వరలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును మంత్రి స్వయంగా చెల్లించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ శారదమ్మ, ప్రైమరీ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్, బీజేపీ నాయకులు అశ్వత్ నారాయణ, బిల్లే శ్రీనివాసులు, కుంచెపు నారప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పించన్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు పంపిణీ చేస్తున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు శనివారం మండలంలోని పెద్దకోట్ల పల్లి గ్రామంలో మండల అభివృద్ధి అధికారి అంజినప్ప, టిడిపి నాయకులు పర్యటించి లబ్ధి దారులకు రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ డెవలప్మెంట్ నెంబర్ సోమ్లా నాయ క్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని మరింత మానవీయంగా ప్రజలకు చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎలాం టి అసౌకర్యం కలగ కుండా ముందస్తు చర్యగా ఒక రోజు ముందుగానే పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగభూషణం నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ శంకర, బీసీ సెల్ నాయకులు, ఉపా ధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, డీలర్ నరసింహులు, రామచంద్ర, నారాయణ స్వామి, గంగులప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## అపరాధ రుసుం విధింపు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శనివారం మండల కేంద్రంలో సరైన అనుమతుల పత్రాలు లేకుండా చక్కెర బస్తాలను దింపుతున్న వాహనాన్ని గుర్తించి అపరాధ రుసుము విధించినట్లు జిల్లా వాణిజ్య శాఖ అధికారి అనిల్ తెలిపారు. వాహనం లోని చక్కెర బస్తాలకు కదిరి వ్యాపారులు పేరిట ఇన్వాయిస్ అనుమతి పత్రాలు ఉన్నాయని, ఎటు వంటి అనుమతి లేకుండా మండల కేంద్రంలో అనధికారికంగా అన్లోడ్ చేస్తున్న 50 బస్తాల చక్కెర ను గుర్తించి అపరాధులు విధించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సరుకుల రవాణా, విక్రయాలకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలన్నారు. అనుమతులు లేకుండా సరుకులు రవాణా చేసినా, అనధికారి కంగా దుకాణాలలో దించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## తుంపర్తి కాలనీలో మంచినీటి సమస్యకు పరిష్కారం

### – మంత్రి సత్యకుమార్, ఇంచార్జ్ హరీష్ బాబుకు కృతజ్ఞతలు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణం లోని తుంపర్తి కాలనీ నందు కొన్ని రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను మంత్రి సత్య కుమార్ యాదవ్, కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణం తుంపర్తి కాలనీలో నీటి మోటార్ వైర్లు కాలిపోవడంతో గత 20 రోజులుగా తీవ్ర మంచినీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే పరిగణనలోకి తీసుకొని, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శనివారం స్వయంగా తుంపర్తి కాలనీకి వెళ్లి అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈఓఆర్డి మరియు పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడిన ఆయన, సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. దీంతో అధికారులు వెంటనే స్పందించి కాలిపోయిన నీటి మోటార్ వైర్లను తక్షణమే మరమ్మత్తు చేయించి ప్రజలకు మంచినీటి సరఫరా పునరుద్ధరించారు. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు కాలనీ ప్రజలు మంత్రి కార్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## హక్కులపై అవగాహన.. సమాజ అభివృద్ధికి పునాది



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవలంతాండలో శనివారం పౌర హక్కుల దినోత్స వాన్ని అధికారులు నిర్వహించి ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించారు. తహశీ ల్దార్ క్రాంతి కుమార్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య హాజరై పౌర హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వంటి ప్రమాదకర అలవాట్లకు బానిసలై అప్పుల పాలవుతున్నారని, ఇది ఆత్మహత్యల వరకు దారితీస్తున్న దుర వస్థగా మారుతోందని హెచ్చరించారు. అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన జీవనం గడపాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలు బాలికల భవిష్యత్తు ను దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు. యువత తమ హక్కులను తెలుసుకొని, సమాజంలో బాధ్యతగా మెలగాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్మశానవాటిక లేకపోవడం, మంచి నీటి సదుపాయం లేకపోవడం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆర్ఐ అశోక్, వీఆర్వో గంగాధర్, టిడిపి నాయకులు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.

### -సైన్స్ తో ప్రయోగాలు, ఒక ప్రక్క మూఢనమ్మకాలు.
### -సైన్స్ ఎందరో మహనీయుల త్యాగఫలం.
### -విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలి.
### -సమాజంలో పేరుకుపోయిన అజ్ఞానాన్ని తొలగించేది సైన్స్ మాత్రమే.
### -పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి.

**రామగిరి మేజర్ న్యూస్:** స్థానిక రామగిరి మండలం నసనకోట ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి విచ్చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ పరికరాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా వీక్షించారు. ఇందులో విద్యార్థుల




ప్రయోగాలు, మోడళ్ళు, చార్టులు, అతి తక్కువ ఖర్చుతో ఖర్చు లేని పరికరాలతో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కళ్యాణి మాట్లాడుతూ.... విద్యార్థులు జ్ఞానం, సృజనాత్మకతను, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాలను, పరిశోధన భావం పెంపొందించుకోవడం ప్రతి విద్యార్థి ద్వారా వారి ప్రతిభను ప్రదర్శించే వేదిక కల్పించడం మన కర్తవ్యం అని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. వీటిని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలలోని పాఠశాల విద్యార్థులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, గణిత ఉపాధ్యాయుడు బండారు మల్లికార్జున, ప్రవీణ, కుల్లాయమ్మ, శశికళ, సుమలత, షమీనా, శ్రీనివాసులు, పిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా సైన్స్ డే



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సైన్స్ డే దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం సైన్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో అంజినప్ప ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థినులు తయారు చేసిన వివిధ ప్రయోగాలను పరిశీలించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థినులు నూతన టెక్నాలజీతో కొత్త అంశాలను తెలుసు కొని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రయోగం కార్యక్రమాలు అన్వేషించాలని ఎంపిడివో విద్యార్థినిలకు సూచించారు. సందర్భంగా ప్రయోగాలు అద్భుతంగా తయారు చేసిన , వాటి పనితీరు పట్ల విద్యార్థినులు వివరించిన తీరును ఎంపీడీవో అభినం దించారు. కార్యక్రమంలో ఎస్ఓ లక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు సుజాత, శోభారాణి, హన్నా, స్వర్ణ, శ్రీవాణి, ప్రియాంక, భాగ్యలక్ష్మి, నిర్మల, సరిత, శారద భాయి, సిబ్బంది ఉన్నారు.

# తిమ్మారెడ్డి పల్లిలో ముందస్తుగా ఘనంగా పెన్షన్ల పంపిణీ

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు ప్రభుత్వ సెలవు దినం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందజేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్‌రావు,బాలాజీ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాలను అందించారు. గ్రామంలో వృద్ధులు, విధవలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని, సామాజిక భద్రతా పథకాల ద్వారా బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎల్లప్పుడూ పురం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన సూచనల మేరకు ప్రతి పథకం లబ్ధిదారులకు సమయానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ రంగా రెడ్డి.వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి. ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్.మల్లి రెడ్డి.ఆంజనప్ప. మల్లికార్జున ప్రవీణ్. విజయ్.రాజు తిప్పరెడ్డి. రంగప్ప.నందిసప్ప.హనుమంత రెడ్డి.బయప రెడ్డి.తెలుగు యువత అధ్యక్షులు మురళి. డిలార్లు గంగాధరప్ప. ముద్దన్న . ఆటో కలిమ్. రామాంజినేయులు. చంద్ భాషా.అధిమూర్తి.అంజి. టీడీపీ పార్టీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.





## వీరనారాయణరెడ్డి సేవలు మరువలేనివి

### -ఘనంగా గ్రంథాలయ అధికారి పదవీ విరమణ

**రాప్తాడు మేజర్ న్యూస్:** గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి సేవలు మరువలేనివని గ్రంథాలయ కార్యదర్శి కమ్మన్న అన్నారు . శనివారం నియోజకవర్గ కేంద్రంలో రాప్తాడు శాఖ గ్రంథాలయలో గ్రంథాలయాధికారి



వి. వీరనారాయణరెడ్డి ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా రాప్తాడు గ్రంథాలయం ఆవరణంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ కార్యదర్శి కమ్మన్న హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి విధి నిర్వహణలో చిత్తశుద్ధిగా ఉండి విద్యార్థులకు పాఠకులకు ఎనలేని సేవలు అందించారని అన్నారు ప్రతి ఒక్కరూ ఆయనను పూర్తిగా తీసుకొని సమయపాలనను పాటించాలన్నారు. అనంతరం వీరనారాయణరెడ్డి దంపతులను అందరూ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాలు, హెచ్ఎం టి. రాజేశ్వరి, ఉపాధ్యాయుడు పి. లక్ష్మణ్, వీరనారాయణరెడ్డి,ఉద్యోగ జేఏసీ సంఘం వై. ప్రతాపరెడ్డి,కె. జయరాం,హెచ్ శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు,డి. గోవిందు, సీనియర్ అసిస్టెంట్ ఆర్. ఎస్.రాజు,ఎస్. జయరాములు, వి. చంద్రావతి , బి. శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో లైన్మెన్ కృషి అభినందనీయం : ఈ శివ రాములు

### రిటైర్ లైన్ మెన్‌కు ఘన వీడ్కోలు పలికిన పరమేష్ ,సంజీవరెడ్డి

**రామగిరి మేజర్ న్యూస్:** రిటైర్ అయిన లైన్ మెన్ కు విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలకడం అనేది ఆ ఉద్యోగి దశాబ్దాల కాలం పాటు అందించిన సేవలకు దక్కిన గొప్ప గౌరవం. శనివారం రామగిరి



మండలం లోని పేరూరు సబ్‌స్టేషన్లో లైన్మెన్ గా పనిచేసిన గోపాలకృష్ణను రిటైర్మెంట్ సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్లో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన లైన్ మెన్ ను తోటి సిబ్బంది, అధికారులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసారు. ఈఇ శివ రాములు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లైన్ మెన్ పడే శ్రమను, విద్యుత్ సరఫరాలో ఆయన పోషించిన కీలక పాత్ర అభినందనీయమని ఆయన పేపేర్కొన్నారు.ఎండనక, వాననక ప్రాణాలకు తెగించి విద్యుత్ లైన్ల మీద పనిచేసే లైన్ మెన్ల సేవలు సమాజానికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. అలాగే రామగిరి లైన్మెన్ పరమేష్ సంజీవరెడ్డి మాట్లాడుతూ గోపాలకృష్ణ విద్యుత్ శాఖలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఏఈ వెంకటేశ్వర్లు, లైన్మెన్ బ్రహ్మయ్య, రామగిరి విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు లైన్మెన్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**గుంటకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వ్యక్తులు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని స్థానిక పి.ఎన్.టి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిసన్ సందర్భంగా సైన్స్ ఫెస్ట్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.ఎస్.జి.ఎస్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఖాజావలి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజం సాంకేతిక, అత్యాధునిక జీవనానికి కారణం చాలా వరకు సైన్స్ ప్రధాన భూమిక పోషిస్తున్నది అని అన్నారు. ఏ.జీ.ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు సైన్స్ లో సరికొత్త విషయాలు కనిపెట్టి దేశానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ప్రపంచం గర్వించదగిన మేటి శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్షించారు. కోఆర్డినేటర్ నాగభూషణం మాట్లాడుతూ, నిత్య జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని అన్నారు. తరువాత విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ మస్తాన్ రావు, సి ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ ఇంచార్జ్ పద్మావతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అంజుమ్ మరియు సైన్స్ అధ్యాపకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల్లో మేధోశక్తి పెంపు

### పాఠశాల అధ్యక్షులు పొరాకు ధనార్జున

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పాఠశాలల్లో నిర్వహించే సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులల్లో మేధోశక్తి పెంపొందుతుందని



పాఠశాల అధ్యక్షులు పొరాళు ధనార్జున పేర్కొన్నారు. స్థానిక సరస్వతి విద్యామందిర్ లో పాఠశాల అధ్యక్షులు పొరాళు ధనార్జున, ప్రధానాచార్యులు రాజేశ్వరి ఆధ్వర్యంలో శనివారం సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 3,4,5 వ తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, మేధోశక్తి పెరుగుతాయన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తిలకించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రిటైర్డ్ పీఆర్ జేఈ సుధాకర్, లయన్స్ క్లబ్ కోశాధికారి పేర్మి సత్యనారాయణతో పాటు మాతాజీలు చంద్రకళ, అనసూయ, మహాదేవి, భవాని, శృతి, కమిటీ సభ్యులు సాంబమూర్తి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా టీడీపల్లి లోని ఎంపీ,యుపిఎస్,నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే,భూతన్న ఆధ్వర్యంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా భారత విజ్ఞానగని సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా కే.భూతన్న మాట్లాడుతూ భారత దేశ వైజ్ఞానిక శాస్త్ర రంగంలో ఎవ్వరూ చేయలేని పరిశోధనలను అత్యంత సునాయసంగా చేసి ప్రపంచ వినువీధుల్లో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార.వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికగా నిలిపి తన భౌతిక శాస్త్రంలో తొలి నోబుల్ అవార్డు అందుకొని ప్రతిష్టాత్మకమైన భారతరత్న పొంది వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా నిలిచిన కాంతి పుంజం సీవీ,రామన్.ఆయన మాటల్లోనే చెప్పాలంటే కష్టపడి పని చేయండి ఆలోచించండి కొత్తవి కనుగొనండి అన్న ఆయన సందేశం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఎస్, హెచ్ఎం,సూర్య ప్రకాష్, సీపీ,రవీంద్ర,గవ్వల రామకృష్ణ,కె.రఘునాథ్ రావు,పరమేశ్వర్,ముబీనా,చైతన్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంత ప్రజల గుండె చప్పుడు ఆర్డిటి

### -ఎఫ్ సి ఆర్ ఏ మార్చి 4న ప్రజా ప్రదర్శన జయప్రదం చేయండి

**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** జిల్లాలో నిత్యం కరువులు వలసలు ఆత్మహత్యలు విద్య వైద్యం సదుపాయాలు లేని జిల్లాగా ఆర్డిటి రాకముందు ఉన్న పరిస్థితి ఆర్డిటి వచ్చిన తర్వాత కొద్దిగా అభివృద్ధిలో మార్పు వచ్చిందని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి 1969లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కుటుంబం అనంతపురంలో సేవలు చేయడానికి వస్తే అనేక అవమానాలు ఆటంకాలు భరించి తమ సంస్థ ద్వారా చాలా పట్టుదలతో ప్రజలు భాగస్వామ్యం చేసి సామాజిక తరగతులకు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అప్పుడు వద్దన్న వాళ్లు ఇప్పుడు సంస్థను కాపాడుకుందాం అని ముందుకు వస్తున్నారు అంటే ఎంతో నిబద్ధతో జిల్లా ప్రజలకు సేవ చేశారో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికీ 56 సంవత్సరాలు తమ సంస్థకు వచ్చిన ప్రతి పైసాకు ప్రభుత్వాలకు లెక్క చెబుతున్న సంస్థ ఆర్డిటి సంస్థ. ఆర్ డి టి సేవలు జిల్లాకు అవసరమని చరిత్ర చెబుతున్నది 1969లో ఎక్కడో స్పెయిన్ దేశం నుండి వచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కుటుంబం తల్లిదండ్రులు లేని పిల్లలు వంద నుంచి 150 మంది అనాథ పిల్లల్ని మద్దతిస్తున్నది అలాగే వైద్య సేవలోనూ పక్క గృహాల నిర్మాణంలోనూ క్రెడిట్ అభివృద్ధిలోనూ మహిళల అభివృద్ధిపై మొదలైన దాని మీద నిధులు ఖర్చు చేస్తున్నది ఆర్డిటి సంస్థ ఆగితే జిల్లా ప్రజల గుండె ఆగినట్లే ఆడిట్ సంస్థ లక్షలాది కుటుంబాలకు అండగా ఉన్న సంస్థకు విదేశీ నిధులు నిలిపివేయడం జిల్లా ప్రజల నోటికాడి బువ్వను లేకుండా చేయడమే ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు వచ్చేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు తీసుకోవాలి తక్షణం ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం కేంద్రంలోని ఎన్ డి ఏ కూటమిలో ఉన్న ముఖ్యమంత్రి చొరవ తీసుకొని రెన్యువల్ సాధించాలని దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన చేపడుతామనీ, మార్చి 4న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ప్రజా ప్రదర్శన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు.



## చెరువులో జారి వృద్ధుడు మృతి

**పరిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వెనుక ఉన్న చెరువులో నారాయణప్ప (92) అనే వృద్ధుడు పడి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, నారాయణప్ప బాత్రూమ్‌కు వెళ్లిన సమయంలో చెరువు దగ్గర కాలు జారి నీటిలో పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పరిగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కూతురు జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పరిగి పోలీసులు తెలిపారు.



## అంగన్వాడి సెంటర్లును అకస్మిక తనిఖీ చేసిన పిడి.

### పంపిణీ కానీ కోడిగుడ్లు పై ఆరా



**కుందుర్పి (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని తమ్మయ్యదొడ్డి శ్రీమజనపల్లి అంగన్వాడి సెంటర్లను ఐసిడిఎస్ పిడి శ్రీదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీస్త్రీలు, బాలింతలు,చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి సెంటర్ లో నుండి పౌష్టికాహారాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తుంది.అందులో భాగంగా కోడిగుడ్లను కూడా పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే.అయితే శ్రీమజనపల్లి,తమ్మయ్యదొడ్డి గ్రామాలలో ప్రజలు కోడిగుడ్లు తినకపోవడంవల్ల అక్కడికి రావాల్సిన గుడ్లు ఇండెంట్ పై ఐసిడిఎస్ పిడి శ్రీదేవి విచారణ నిమిత్తం తనిఖీ చేశారు.అనంతరం ఆయా అంగన్వాడి సెంటర్లలో పలు రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకంలో భాగంగా గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అందాల్సిన సౌకర్యాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కోడిగుడ్ల ఇండెంట్ ఉన్నప్పటికీ ఆరెండు అంగన్వాడి సెంటర్లలో గుడ్లు రిసీవింగ్ సున్నా ఉన్నట్లు ఆమె నిర్ధారించారు. కోడిగుడ్లు తాము తినడం లేదని వాటి ప్లేసులో వేరే ఆహార పదార్థాన్ని అందించేందుకు ప్రయత్నించాలని గ్రామప్రజలు ఆమెకు విన్నవించారు.ఈవిషయాన్ని ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకెళుతున్నట్లు పీడీ తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది విజయలక్ష్మి,కాంతమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ..

### పంపిణీలో పాల్గొన్న క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు.

**మడకశిర రూరల్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పండుగల కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా.సత్యసాయి జిల్లా మడకశిర మండలం జమ్మానిపల్లి,గ్రామంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్, రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే అర్హులకు పింఛన్,లు అందించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ మురళితో పాటు సంబంధిత అధికారులు తెదేపా నాయకులు రంగప్ప, ఆంజనేయులు,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** అనంతపురం జోన్ ఏ జి యం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సైన్స్ ఎక్స్పో ను అత్యద్భుతంగా కన్నుల పండుగగా , నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం (అర్బన్) సిఐ హరినాథ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ మాట్లాడుతూ సర్. సి.వి రామన్1928 కాంతి పరిక్షేపణం పై



సంచలన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసిన భారతీయ భౌతిక శాస్త్రవేత్త. ఈ ఆవిష్కరణకు 1930 లో నోబెల్ బహుమతి పొంది, సైన్స్ లో ఈ పురస్కారం పొందిన మొదటి ఆసియా వ్యక్తిగా నిలిచారు. తదనంతరం విద్యార్థులు తమ యొక్క ప్రతిభ ద్వారా చేసిన సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శన నమూనాల గురించి చక్కగా వివరించిన విద్యార్థులను



అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని నమూనాలను పరిశీలించి విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఈ చైతన్య యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ డీన్ తిప్పారెడ్డి , ప్రైమరీ ఇన్చార్జి లీలావతి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి హేమలత సైన్స్ ఉపాధ్యాయులు మారుతి, హేమన్ హిమబిందు,శివ,చైత్ర ప్రత్యూష, షాహీన పీఈటీలు అశోక్, హరి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎల్.ఆర్.జి. హైస్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచాయతీలో ఉన్న ఎల్.ఆర్.జి. హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపల్ బి.ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జరినా బేగమ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిలోనూ ఉత్సాహం అవసరమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో కరస్పాండెంట్ శేఖర, సిస్టర్ ఆయా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ సీఎం వైయస్ జగన్,ని కలిసిన సామాన్య కార్యకర్త కొర్రకోడు దళిత ప్రశాంత్..



**కూడేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొర్రకోడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త దళిత యూత్ నాయకులు ప్రశాంత్ పులివెందులలోని వైయస్ జగన్ పై ఉన్న ఎనలేని అభిమానముతో మాజీ సీఎం జగన్ఆయనస్వగృహమునందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వైయస్ జగన్ ను కలవడం,చాలా సంతోషంగా ఉందని, వైయస్ జగన్, సార్ కూడా ప్రేమ అభిమానం ఆప్యాయంగా పలకరించడం, నాకుఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.వైసీపీకార్యకర్తలుకు ఎస్సీ ఎస్టీ బిసి బడుగు బలహీన వర్గాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వైయస్ జగన్,దృష్టికి తీసుకువెళ్లా నని, ఆయన విలేకరులకు తెలియజేశారు. వాటికి జగనన్న కూడా సానుకూలంగా స్పందించడం నాకుఎంతో సంతృప్తిని ఆనందాన్ని వ్యక్తం చేశారు.మా అధినాయకుడు వైయస్ జగన్ అన్నతో, కలవడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు, రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతర కృషి

- ఎప్పటికప్పుడు నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులకు విజ్ఞప్తులు
- ఎమ్మెల్యే పనితీరుపై నియోజకవర్గ ప్రజలలో హర్షం
- -దళిత సైన్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. సుజాత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పరిటాల సునీత నిరంతర కృషి చేస్తున్నారని దళిత సైన్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం సుజాత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతమ్మ గెలుపొందినప్పటి నుంచే... నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని.. ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోనూ .. గ్రామాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి హామీ పథకం ద్వారా పల్లె పండుగ కార్యక్రమం కింద సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు అనేక గ్రామాలలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్లు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారని కొనియాడారు. అనారోగ్యం, వివిధ జబ్బులతో బాధపడుతున్న అనేకమంది



పేద ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాది రూపాయలు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకి దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఆయా మండలాల్లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి.. ఆదేశాలు ఇస్తుందని కొనియాడారు. ప్రజల సంక్షేమం, సుభిక్షంగా ఉండడమే లక్ష్యంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. అర్హులైన పింఛన్ దారులు అందరికీ.. ఎక్కడ అన్యాయం జరగకుండా.. పింఛన్ సొమ్ము అందజేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం హర్షనీయమని తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో స్మశానానికి వెళ్లేందుకు దారి లేక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి పరిటాల సునీతమ్మ తీసుకెళ్లారని, త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేస్తున్న.. కృషి పై ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని సుజాత కొనియాడారు.

# ఆ మండలాలలో ప్రజల సమస్యలను పరిష్కరించండి

– జిల్లా కలెక్టర్ ఆనంద్ కు విన్నవించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

– హంద్రీనీవా–పీఏబిఆర్ కాల్వల అనుసంధానంపై పరిటాల శ్రీరామ్ వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి 4న ముఖ్యమంత్రి చంద్రబాబుతో అనంతపురం జిల్లా నేతల సమావేశం ఉన్న నేపథ్యంలో ఆమె కలెక్టర్ తో ప్రత్యేకంగా కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లోని సమస్యల గురించి కలెక్టర్ కు వివరించారు. జిల్లాల వారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మూడు మండలాల సమస్యల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండల కాలనీల పరిధిలో ప్రవహించే నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి రూ.40 కోట్లు, జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి నిర్మిస్తున్న పైప్ లైన్ కు సంబంధించిన పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పలు చెరువులకు నీరందించే అంశం గురించి కూడా చర్చించారు. ఆత్మకూరు మండలంలోని హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి అదే మండలంలోని పీఏబీఆర్ కుడి కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు చేసే అంశం గురించి సునీత, శ్రీరామ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కాల్వల అనుసంధానం ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని 50 చెరువులకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. పండమేరు వాగు పై బ్రిడ్జి, రేమాండ్స్ సంస్థ ఏర్పాటును వేగవంతం చేయడం, పలు రోడ్ల నిర్మాణాలు, పండమేరు, పంపనూరు ఆలయాల వద్ద టూరిజం పార్కుల ఏర్పాటు గురించి చర్చించారు. వీటన్నింటిపై ఇప్పటికే ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖల మంత్రులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. సీఎంతో భేటీ అయిన సమయంలో మీ ద్వారా నివేదిక ఇవ్వాలని కోరారు. అలాగే ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ తో ఈ అంశాల గురించి మేము మాట్లాడామని తమరు కూడా చర్చించాలని కోరారు.



అన్ని అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. నిధులు వచ్చేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. మరోవైపు ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి స్మశానానికి వెళ్లే దారి పరిష్కారం, రోడ్డు నిర్మాణం గురించి ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు. ఎవరైనా చనిపోతే.. మృతదేహాన్ని తీసుకెళ్లాలంటే.. వర్షపు నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అక్కడ సి.సి రోడ్డు, డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ఓ.ఆనంద్ ఎమ్మెల్యే సునీతకు హామీ ఇచ్చారు.

## ధనాపురం జెడ్పీ హైస్కూల్లో సైన్స్ దినోత్సవం

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ధనాపురం గ్రామంలో జెడ్పీ హైస్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లక్ష్మీదేవి , శేషాచలం ఎస్ఎంసి చైర్మన్ శివలింగప్ప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు . విద్యార్థుల కోసం క్విజ్, స్పెల్‌బీ, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు స్మార్ట్ గ్రీన్ ఎనర్జీ సిటీ, డిఫారెస్టేషన్ ప్రభావాలు, రామన్ ఎఫెక్ట్ వంటి సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. సైన్స్ రంగోలి, స్కిట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ధనాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందిందని నిర్వాహకులు తెలిపారు.





## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం.

**మడకశిర, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామంలో శనివారం మండల కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు నాయకులు పెన్షన్ నగదును పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు పంచాయతీ అధ్యక్షులు కదిరి నరసింహామూర్తి, డీలర్ మధుసూదన్, ఆయకట్టు సర్పంచ్ పెద్ది మూర్తి, శాంతారామ్, సిద్ధప్ప, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు సత్తిరెడ్డిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్..



**కూడేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని, పి నారాయణపురం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త సత్తిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను శనివారం సాయంత్రం ఏడు గంటలకు వారి స్వగ్రామమైన ఈ నారాయణపురం గ్రామానికి వెళ్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆయనను పరామర్శించారు. ఆయన వెంటకూడేరు బిజెపి మండల కమిటీఅధ్యక్షులు నాగరాజు జిల్లా ఐటీ కన్వీనర్ భీమశేఖర్, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజి, అశోక్, యుగేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ఓబులమ్మ గ్రామ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:సర్పంచ్ దేగల లలితమ్మ కృష్ణమూర్తి

ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ దేగల లలితమ్మ,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మార్చి 1ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే ఫిబ్రవరి 28 శనివారం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అనంతపురం అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు,నారాయణస్వామి, కురుబ ఓబులపతి, వడ్డే రామాంజనేయులు,దేగల లక్ష్మయ్య, ఓబులేష్, ఆదిరెడ్డి, శంకరయ్య,నరసింహులు,దేగల పెద్ద ఓబులేష్ , బెస్త రంగయ్య, వడ్డే నల్లప్ప,సచివాలయ సిబ్బంది కేశవ,నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పేద అమ్మాయి పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ ముదిగల్లు గ్రామానికి చెందిన ప్రమీద అనే అమ్మాయికి తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథగా ఉన్న ఆఅమ్మాయి పెళ్లి కోసం ఒక పట్టు చీర, 15 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, ఊటంకి రామాంజనేయులు, మంజు, రమేష్, కామక్కపల్లి నాగరాజు ల సమక్షంలో అమ్మాయి పెదనాన్న పెద్దమ్మలకు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు.



## నూతన గృహప్రవేశంలో టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన వేలూరు విజయ భాస్కర్ నాయుడు ఆహ్వానం మేరకు పట్టణంలోని ఆయన నూతన గృహప్రవేశంలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా గుడిబండ అధికారులు ప్రకటన

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ ను కరువు మండలంగా గుడిబండ మండలాన్ని ప్రభుత్వం ప్రకటించిందని ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుడిబండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందని కావున మండలంలోని ఉపాధి హామీ కూలీలకు 50 రోజులు పని దినాలు ఎక్కువగా కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కూలీలను కోరారు. కూలీలు రైతులు విజ్ఞప్తి మేరకు రాయలసీమ లో కరువు కాటకాలలో అల్లాడుతున్న త్రాగడానికి త్రాగునీరు కూడా కరువుగా ఉండే సీమ లో ఉపాధి కూలీలకు 50 రోజు పని దినాలను పెంచడం గుడిబండ ను కరువు మండలాలుగా ప్రకటించడం పై ఇక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలు రైతులు లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు.



# మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల జోరు

స్పీడ్ గా సాగుతున్న గాంధీ సర్కిల్లో డ్రైనేజి పనులు

డ్రైనేజీ పనుల పరిశీలించిన టీడీపీ యువ నాయకులు దేవినేని అవినాష్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :–** పట్టణంలోని ప్రధాన కూడలి అయిన గాంధీ సర్కిల్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు దేవినేని అవినాష్ శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని టీడీపీ యువ నాయకులు అవినాష్ అధికారులను ఆదేశించారు. టీడీపీ నాయకులు గోపి మున్సిపల్ వైస్ చైర్మన్ జయం పణీంద్ర , మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం లతో కలిసి పనుల నాణ్యతను ఆయన పర్యవేక్షించారు. అభివృద్ధి పనులతో పాటు, గాంధీ సర్కిల్‌ను మహాత్మా గాంధీ విగ్రహం. అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం. ఈ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణ గౌరవాన్ని పెంచేలా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఈ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు ఈ సందర్భంగా నేతలు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తీసుకుంటున్న ప్రత్యేక చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని అనంతపురం నగర సీపీఐ సమితి ఆధ్వర్యంలో రాంనగర్‌లోని డ్రగ్ కంట్రోల్ కార్యాలయం వద్ద మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ మాఫియా దందా పెరుగుతోందని, ప్రజలు ఆసుపత్రుల్లో అవసరమైన మందులు కొనలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా రోగులు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. పక్క రాష్ట్రాల మెడికల్ దందా నడుపుతున్నటువంటి వారి నుండి పేరులేని, నాణ్యతలేని మందులు కొనుగోలు చేసి రాష్ట్రంలో పేరుమోసిన మెడికల్ స్టోర్లలో లేబుళ్లు మార్చి విక్రయిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మండిపడ్డారు. అలాగే మెడిసిన్స్ పైన జీఎస్టీ తొలగించి సుగర్ బీపీ లాంటి మందులపైన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒక్క మెడిసిన్ మెడికల్ షాప్ లోను ఫార్మసీస్ట్స్ లేకుండ డాక్టర్ మెడికల్ ప్రెసిక్రిప్షన్ లేకున్నా మందులు విక్రయం చేయడం. డ్రగ్ కంట్రోల్ అధికారులు కుర్చీలకే పరిమితమై తనిఖీలు నిర్వహించడంలో విఫలమయ్యారని, అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ అక్రమాలపై ప్రభుత్వం ప్రత్యక్షంగానో పరోక్షంగానో కఠిన చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు.ప్రతి జిల్లాలో మెడికల్ టెస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మందుల నాణ్యతను పరీక్షించే వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య ,నగర కార్యవర్గ సభ్యులు ఎల్లుట్ల నారాయణస్వామి సూర్యనారాయణ ,జమీర్, రాజు,ఏఐవైఎఫ్ శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు యశోదమ్మ, చేతి వృత్తిదారుల జిల్లా నాయకులు నగప్పా తదితరులు పాల్గొన్నారు.




# ఒక్కలిగ సంఘం నుండి 6 మంది డైరెక్టర్లు ఎంపిక

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల ఆవరణంలో శనివారం కుంచిటి వక్కలిగ కుల బాంధవులు సమీక్ష సమావేశం నిర్వచించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మండల పరిధిలోని అన్ని గ్రామాల వక్కలిగ కుల బాంధవులు కలిసి ఆరు మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. కాంత రాజు హాలుకూరు, గణేష్ విరప సముద్రం, కె తిప్పేస్వామి కెంకేర, విశ్వనాథ్ గౌడనకుంట, కేంచప్ప కనకనపల్లి, చంద్రప్ప అమరాపురం వక్కలిగా కుల బాంధవులు ఏకగ్రీవంగా ఈ ఆరు మందిని డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఆదివారం మడకశిర పట్టణంలో జరగబోయే కుంచిటి వక్కలిగ అధ్యక్ష ఎన్నికల్లో వీరే పాల్గొంటారు. కుల బంధువులు పలువురు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# మేళాపురం - ముదిరెడ్డిపల్లి రోడ్డు విస్తరణపై ఆందోళన

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మేళాపురం, ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు రోడ్డు విస్తరణ పనులను ఆపాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆందోళన నిర్వహించారు. రోడ్డు విస్తరణతో తమ ఇళ్లు, దుకాణాలు కూలిపోతాయని, కుటుంబాలు వీధులపై పడుతాయని భయపడుతూ మహిళలు తీవ్రంగా వాపోయారు. టీడీపీకి మద్దతు ఇచ్చినా ఇప్పుడు అదే పార్టీ నష్టం కలిగిస్తోందని "ఇక టీడీపీ వద్దు" అంటూ నినాదాలు చేశారు. కౌన్సిల్ సమావేశంలో ఆందోళన ఫిబ్రవరి 28 న హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ముదిరెడ్డిపల్లి రోడ్డు విస్తరణ అజెండాలో చర్చకు వచ్చింది. దీనిని తెలుసుకుని గ్రామస్తులు కార్యాలయం ముందు తలపడి, పనులు ఆపమని వినతిపత్రం సమర్పించారు. పూర్వీకుల ఆస్తిపై ఇళ్లు కట్టుకుని, రోడ్డు ప్రాంతంలో దుకాణాలు నడుపుతున్నామని, సమాచారం లేకుండానే పనులు ప్రారంభిస్తే తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల స్పందన మున్సిపల్ చైర్మన్ డి.రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ఆందోళనకారులకు భరోసా ఇచ్చారు. ఎవరికీ నష్టం కలగకుండా అందరికీ అనుకూలంగా రోడ్డు విస్తరణ చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈడిగ నారాయణస్వామి, శైలశ్రీ ప్రభాకర్, కాలిద్ తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసిన

## మండల కన్వీనర్ కృష్ణమూర్తి

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కె శివరమ్ గొల్లహట్టి గ్రామం నందు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు అందించే సామాజిక భద్రత పింఛన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈ కృష్ణమూర్తి తోటి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రతి నెల ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల కు ఉదయం కాలమే వారి చేతికి అందించడం జరుగుతుందని దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గత ఎన్నికల వేళలో ఇచ్చిన హామీల నెరవేర్చేందుకే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి 4000/- నుండి 15000/- వరకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగరాజు, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతరాయ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసిన

## జనసేన నాయకుడు శివకుమార్ యాదవ్

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కె శివరమ్ గొల్లహట్టి గ్రామం నందు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు అందించే సామాజిక భద్రత పింఛన్లను అమరాపురం మండలం జనసేన యువ నాయకుడు కేశవరం పంచాయతీ కే గొల్లటి శివకుమార్ యాదవ్ లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రతి నెల ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల కు ఉదయం కాలమే వారి చేతికి అందించడం జరుగుతుందని దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గత ఎన్నికల వేళలో ఇచ్చిన హామీల నెరవేర్చేందుకే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి 4000/- నుండి 15000/- వరకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ రాజు మరియు లబ్ధిదారులు తిమ్మక్క పుట్టిరమ్మ తిమ్మజి ఉన్నారు.



# సమాజం మనుగడకు సైన్సే కీలకం

## – యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఐఐసీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర రెడ్డి హాజరై ప్రసంగిస్తూ సమాజం మనుగడ సైన్స్ పై ఆధార పడి ఉందని మానవుని మనుగడ శాంతంగా, ఆనందంగా కొనసాగాలంటే సైన్స్కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేటి తరం విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా మారి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆకాక్షించారు. ముఖ్య అతిథిగా యస్.యస్.బి.ఎన్ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.సి.సరితా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని గుర్తించి వెలికితీయడంలో అధ్యాపకులు కీలకం అన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, ఒక దేశ అభివద్ధిలో సైన్స్ పాత్ర గురించి విద్యార్థులకు విశదీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా .ఎన్.ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ విధానాన్ని ఎలా అలవరచుకోవాలి, సైన్సును ఆసక్తిగా ఎలా చదవాలో తెలియజేశారు. అనంతరం ఇప్పటిదాకా ప్రపంచ గతిని మార్చిన సైన్స్ ఆవిష్కరణలను తెలియజేశారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎ.శ్రీనాథ్,ఎలక్ట్రానిక్స్ హెచ్. ఓ.డి కె.జగదీష్ కుమార్.యస్.రిజ్వానా బేగం,సుదర్శన్ రెడ్డి , ఫిజిక్స్ హెచ్. ఓ.డి చంద్రశేఖర్ రెడ్డి,ఎన్.విజయ లక్ష్మి ,ఇతర అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థుల హవా...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జనవరి 18 న జరిగిన సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చటారని రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రాఘవేంద్ర గురుప్రసాద్ తెలియజేశారు. మా విద్యార్థులు మోక్షిత్ సుబ్రహ్మణ్యం 278 మహమ్మద్ అనీస్ 277 జతిన్ 273 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 8, 9, 14 ర్యాంకులను సాధించారు. యస్ . హాజీ కలామ్ -258 ,యమ్.గోకుల్ నంద రెడ్డి -257 , కె వి . మంజునాథ్ -257 , బి . తన్వి శ్రీ -253, యస్ . కేదార్ రాజ్ -253 , సి . హెమ్ విక్యాత్ -252 , సి . హెమ్ విక్యాత్ -252 , కె . హితేష్ కుమార్ -251, దైవిక రెడ్డి - 250, సాత్విక శ్రీ యన్ రెడ్డి - 250, బాలాజి నాయుడు - 249, వి . స్టీఫన్ కార్తీక్ -249 , జి . చందు 246, జి . సింధు 245 , జె . తతవజ్ఞ -244 , జి .ఋషి కేష్ చౌదరి -243 , యు . చరిత్ రెడ్డి -240, బి . యశీశీద్ రాజ్ -239 , వై . మోక్షజ్ఞ తేజ -234 , బి .తేజ్ కుమార్ -233, భూమిక రెడ్డి - 233,, జి. ప్రణవి -232 , పి .తేజ శ్రీ -230 , యమ్ . రోహన్ ప్రణయ్ -227 , బి .ఋత్విక్ -226 , బి .సాయి ఆర్తీక్ పృథ్వీ -225 , సి . దీక్షిత సాయి -224 , యమ్ .రేవంత్ నాయక్ -223 , యమ్ .భాంధవి ప్రియదర్శిని -222 , జి.కేతన్ కార్తికేయ -220 , యన్ .శ్రీ నిధి -219 , జి . కేతన్ -218, యస్ . అబిహా -212 , సి .ఉష -209 , సి .వెంకట ప్రజిత్ -208 , పి . లక్షిత్ శ్రీ సాయి -206 , పి .కుశాలీ -206 ,ఆర్ . చెరిత్ మహేష్ రెడ్డి -204 , వై. చర్వి రెడ్డి -203 , యన్ . ధన్విన్ భవేశ రెడ్డి -200, రచన రెడ్డి - 200 మార్కులు సాధించారు.



## అవ్వ తాతల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని 31 వ వార్డు బాపూజీ నగర్ లో శనివారం ఉదయం 6 గంటలకు పద్మ భూషణ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వార్డు ఇన్చార్జ్ , తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు సుమో శీన, జనసేన మండల అధ్యక్షులు (చక్రి) చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఒకటి ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం వితంతువులకు ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేశామన్నారు, అవ్వ తాతల , వితంతువులకళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, సచివాలయ సిబ్బంది ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఒక రోజు ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని 3 వ వార్డు ఆర్టీసీ కాలనీలో పద్మ భూషణ్ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పార్లమెంట్ కార్యదర్శి రూబీనబేగం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవ్వ తాతలకు ,వితంతువులకు తదితరులకు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రేమాభిమానాలతో పారిశుద్ధ కార్మికులకు కొత్త దుస్తులను పంపిణీ చేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ ,కాలనీ ప్రజలు, సచివాల సిబ్బంది ,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగా పెన్షన్ల పంపిణీ

**హిందూపురం మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రతినెల ఒకటో తేదీ నే ఖచ్చితంగా రాష్ట్రంలోని పెన్షనర్లకు పెన్షన్ అందే విధంగా చర్యలు చేపడుతుండడం అదేవిధంగా ఒకటవ తేదీ ఏదైనా సెలవు వస్తే అంతకు ముందు రోజే పెన్షన్లు అందించి పెన్షన్ల జీవితాల్లో ఆనందం నింపుతున్నారు. అలాగే ఈ నెల మార్చి 1 వ తేదీ ఆదివారం రావడంతో శనివారం ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 28 నాడే పెన్షన్లు అందించడం జరిగింది. అందులో భాగంగా పట్టణంలో పలు వార్డులలో మున్సిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ పలు వార్డులలో పెన్షన్ అందించారు. కుటుమీ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్ దుర్గా మంజుల నాయకులు అమర్నాథ్, భాస్కర్, దుర్గా నవీన్ ,అజ్మతుల్లా, దుర్గా నాని ,తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ సమాజాన్ని నిర్మించడం జెవివి లక్ష్యం

### మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మూఢనమ్మకాలు,అశాస్త్రీయ భావాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం జెవివి లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు.జన విజ్ఞాన వేదిక 37వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శనివారం నగరంలోని స్థానిక ఎన్జీవో హోం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ1988 ఫిబ్రవరి 28 రెండవ జాతీయ సైన్స్ దినోత్సవం రోజు జెవివి ఏర్పాట అయిందని అన్నారు.ఆనాటి నుండి నేటి వరకు“ప్రజల కోసం సైన్స్,ప్రగతి కోసం సైన్స్,దేశ స్వావలంబన కోసం సైన్స్,ప్రపంచ శాంతి కోసం సైన్స్ వంటి వాటి లక్ష్య సాధన కోసం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలగించి వారిలో చైతన్యం కలిగించే అనేక కార్యక్రమాలను నిర్వహించిందన్నారు.ప్రజలకు అవసరమైన అన్ని రంగాలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు విద్యా, వైద్యం,పర్యావరణ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.శాస్త్ర విజ్ఞాన ప్రచారం శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడం తక్షణంగా జరగాలని జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు కే.కొండయ్య అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సమగ్రమైన శాస్త్రయ అవగాహన పెంపొందించడమే ప్రధాన కర్తవ్యం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా జెవివి ఆవశ్యకత ఎంతో ఉందని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెవివి మాజీ నాయకులు తరిమెల అమర్నాథ్ రెడ్డి,భాషా,రాజమోహన్,డాక్టర్ పి.ప్రసూన,సాకే భాస్కర్ అనేక విషయాలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.పి.చిత్తప్ప జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్,నాయకులు పి.శ్రీనివాసరావు,సాకే తిరుపాల్ కె.ప్రసాద్ రెడ్డి,ఎం.రామిరెడ్డి,కె.నాగరత్న బాలకృష్ణ,మసూద్ యుటిఎఫ్ నాయకులు రమణయ్య, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.




## కనుల పండువగ జాతీయ సైన్స్ దినోత్సవం

### విద్యార్థులను ప్రోత్సహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రథమ,ద్వితీయ స్థానాల్ని సంపాదించిన రుద్రంపల్లి అపిలేపల్లి పాఠశాల విద్యార్థులు.

**కుందుర్పి(మేజర్ న్యూస్):** జాతీయసైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని కుందుర్తి మండల వ్యాప్తంగా అనేక పాఠశాలలు కన్నుల పండుగ నిర్వహించారు. కుందుర్తి ఆపిలేపల్లి ఉన్నత పాఠశాలలతో పాటు మాయదారులపల్లి ఇతర పాఠశాలల్లోనూ ఆయా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రధానంగా మండల కేంద్రంలోని ఫాదర్ ఫెర్రర్ ఆలయం వద్ద ఉన్న మోడల్ ప్రాథమికపాఠశాలలో



మండల విద్యాశాఖఅధికా రులు తిప్పేస్వామి,లక్ష్మీదేవిల ఆధ్వర్యంలో మండలస్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని వివిధ ప్రభుత్వపాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల ఆధ్వర్యంచే తయారు చేసిన పలురకాల సైన్స్ నమూనా లనుప్రదర్శించారు. .



సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని కుందుర్పి ఎంపీడీవో లక్ష్మి శంకర్ ప్రారంభించారు.

ఫిజికల్ సైన్స్,బయాలజీ ఉపాధ్యాయులునాగరాజు, హనుమంతప్ప, జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు ప్రతి నమూనాను పరిశీలించి, ప్రయోగవివరణను పిల్లల ద్వారా తెలుసుకొని వారిలోని సృజనాత్మకతను వారు గుర్తిశీచారు.వారిలో మొదటి బహుమతి రుద్రంపల్లి పాఠశాలకు (మనుశ్రీ,శ్రావణి జ్ఞానసాయి బృందానికి) ద్వితీయ బహుమతి అపిలేపల్లి పాఠశాలకు ( అభిరామ్,అర్చన)లకు దక్కింది.ఈకార్యక్రమం లో వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.. లబ్ధిదారుల్లో ఆనందం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మార్చి 1 ఆదివారం సెలవు దినం కావ డంతో పింఛన్ దారు లకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభు త్వం ముందస్తు చర్యలు తీసుకుంది. అధికారుల ఆదేశాల మేరకు శనివారం మండలం లోని తనకల్లు, గోళ్లవారిపల్లి, కొక్కంటి క్రాస్ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందు గానే ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి హిందూపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల ఫలితంగా పింఛన్ల పెంపు అమలులోకి రావడం పట్ల లబ్ధి దారులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పింఛన్ పొందడం కష్టసాధ్యంగా ఉండేదని, ప్రస్తుతం వ్యవస్థ పారదర్శకంగా మారడంతో పాటు వృద్ధులకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 చొప్పున అందడం ద్వారా గణనీయమైన ఉపశమనం లభి స్తోందని తెలిపారు.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ముందస్తుగా పింఛన్లు అందడంతో లబ్ధి దారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ముందస్తు పంపిణీతో గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య పింఛన్‌దారుల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మాజీ సర్పంచ్ బుగిడే గోవిందు, వీఆర్వో హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి.

**హిందూపురం మేజర్ న్యూస్:** పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణం లోని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రశ్నించడం అనే ప్రక్రియ అనేక ఆవిష్కరణలకు కారణభూతమైంది. ప్రశ్న ఆలోచన దృక్పతనాన్ని మెరుగుపరిచి , లోపాలను సరిదిద్ది నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది. థామస్ ఆల్వా ఎడిసన్ వందలసార్లు ప్రయోగంలోని లోపాలను సవరించుకోవడం వల్ల ఈరోజు చీకటిలో వెలుగునిచ్చే బల్బు ఆవిష్కరించబడింది. పలు రోగాలకు జబ్బులకు మందులు కూడా ఇదే విధంగా ఆవిష్కరించబడ్డాయి. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ వినూత్న ఆలోచనలతోనే వైజ్ఞానిక అభివృద్ధి జరుగుతుందన్నారు. వైజ్ఞానిక అభివృద్ధితోనే సమాజాభివృద్ధి జరుగుతుంది. ఈరోజు అనుభవిస్తున్నటువంటి సకల మానవ సౌకర్యాలకు మూల కారణం సైన్స్. సైన్స్ లేకపోతే ఇలాంటి సామాజిక పరిణామం జరిగి ఉండేది కాదు. కావున విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి మరిన్ని కొత్త ఆవిష్కరణలకు నడుము బిగించాలని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటరమణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలను కొనియాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో చేసిన విశేషమైన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబలం , సిద్ధగిరి శ్రీనివాసులు,పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు అనిత వాణి, హరిత , బాలకృష్ణ ,పాఠశాలలోని బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# నాగులగుడ్డం తాండా గ్రామంలో అభివృద్ధి పనుల విషయంలో వివాదం

సీసీ రోడ్ల కాంట్రాక్ట్ పనుల కోసం రెండు వర్గాలుగా విడిపోయిన నాయకులు

ఓ మండల అధికారి నిర్లక్ష్యంతోనే గ్రామంలో వివాదం చేలరేగిందంటున్న తాండా వాసులు

**శింగనమల,/ బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్**శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో అభివృద్ధి పనుల విషయంలో టిడిపి నాయకుల మధ్య వివాదం చెలరేగింది.సీసీ రోడ్ల కాంట్రాక్ట్ పనుల కోసం నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి పనుల కోసం గొడవకు దిగారు.ఇదంతా గ్రామంలో సమన్వయం చేయాల్సిన ఓ మండల అధికారి గ్రామంలో వివాదం చేలరేగేలా చేశారని తాండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల అభివృద్ధి చేయడం పక్కనుంచితే ఆ అధికారి నిర్వాకం వలన గత నెలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి కార్యక్రమంనకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తాండాకు రాగా ఆ గ్రామస్థులు అడుగడుగునా అడ్డుకోవడంతో పాటు ఆ మండల అధికారి ఎక్కడా మేడమ్ అంటూ నిలదీయడం జరిగింది.అప్పటి నుంచి ఆప్పటి వరకు కూడా అంతెందుకు ఈరోజు ఇంత వివాదం ఇంత సమస్య జరిగినా గ్రామంలోకి రాలేదంటే ఆ గ్రామంలో ఆ అధికారిపై ఎంత వ్యతిరేకత వుందో ఆట్లే అర్థం చేసుకోవచ్చు.మరీ



ఇంత జరుగుతున్న ఆ అధికారిపై జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అని తాండా గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అసలే సర్పంచ్ ,ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు సమీపిస్తున్నాయని ఇటువంటి తరుణంలో ఇలాంటి అధికారులతో తీవ్ర తలనొప్పేనని కూటమి పార్టీ నాయకులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.అది అటు వుంచితే ఇప్పుడు తాండా గ్రామంలో కూడా ఆ అధికారినే రెండు



వర్గాల వారికి పనులు మీకేనంటూ ఇద్దరికి యం బుక్ లు రెడీ చేయించారనే విమర్శలను తాండా వాసులు తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కష్టపడి తాండా అభివృద్ధి కోసం ఎన్నో నిధులు తీసుకవస్తే అధికారులు గ్రామస్థులకు సమన్వయం కల్పించడంలో విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. నాగులగుడ్డం తండాలో దర్తీ ఆబా జనజాతీయ గ్రామోత్కర్ష అభియాన్ పథకం క్రింద చేపట్టబోయే అభివృద్ధి పనులలో నూతన పంచాయతీ భవనంకు 35 లక్షలు,నూతన హెల్త్ సెంటర్ 32 లక్షలు,తాగునీటి సదుపాయం కోసం బోరు,మోటార్ 5 లక్షలు పూర్తి అయింది.జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అంచనా వ్యయం 24 లక్షలు,నూతన సీసీ రోడ్లు 53 లక్షలు మంజూరు చేశామన్నారు.గోకులం షెడ్లు 12.27 లక్షలతో పూర్తి చేశామన్నారు.పియంఎవై హౌసింగ్ క్రింద



79 ఇళు

మంజూరయ్యాయి.ఆర్డీయస్ స్కీం ఎలక్ట్రిసిటీ సప్లై కోసం 351 ఇళ్లకు 69.81 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు.351 ఇళ్లకు సోలార్ ఎలక్ట్రిసిటీ,509 మందికి సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్,6 కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనానికి 10 లక్షలు కేటాయించామని,విద్య, హాస్టల్ వసతుల కోసం 9.65 లక్షలు కేటాయించామని అన్ని అభివృద్ధి పనులు దర్తీ ఆబా జనజాతీయ గ్రామోత్కర్ష అభియాన్ పథకం కింద శాంక్షన్ కావడం గమనార్హం.

జిల్లాలో కేవలం మూడు తండాలకు మాత్రమే ఈ స్కీమ్ కింద అభివృద్ధి పనులు మంజూరు కాగా శింగనమల నియోజకవర్గం నుంచి నాగులగుడ్డం తండా ఎంపిక కావడం విశేషం.చివరకు పంచాయితీ రాజ్ డీఈ కృష్ణజ్యోతి,శింగనమల సీఐ కౌలుట్లయ్య, పోలీస్ సిబ్బందితో తాండా గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి సీసీ రోడ్ల పనులను పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలోనే నిర్వహిస్తామని గ్రామస్థులు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.చివరకు అధికారులు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగింది.అభివృద్ధి పనులకు ఎవరు ఆటంకం కలిగించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని వారు ఆదేశించడం జరిగింది.

# సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసిన

## క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కనకనపల్లి గ్రామం నందు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు అందించే సామాజిక భద్రత పింఛన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ తోటి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రతి నెల ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల కు ఉదయం కాలమే వారి చేతికి అందించడం జరుగుతుందని దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గత ఎన్నికల వేళలో ఇచ్చిన హామీల నెరవేర్చేందుకే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి 4000/- నుండి 15000/- వరకు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి కౌన్సిలర్లు







**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తాడిపత్రి పట్టణంలోని టిడిపి కౌన్సిలర్లు శనివారం వారి పరిధిలోని వార్డులలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పట్టణంలోని 21వ వార్డు టైలర్స్ కాలనీలో టి. హుసేన్ భాష, 33 వార్డు నందు విజయ్ కుమార్,27 వార్డు ఆస్పత్రి పాలెం నందు రేష్మ పర్వీన్ వారి వార్డ్ పరిధిలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగుల పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. 1 వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు అని తెలిపారు. పెన్షన్ మొత్తాన్ని నేరుగా ఇంటి వద్దే అందుకోవడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ సిమెంట్ పోలన్న...

## రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ఐదేళ్ల వైఎసఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని, రైతు సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లలోపే రైతులకు అండగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే చెందిందన్నారు. అదేవిధంగా హంద్రీ-నీవా కాలువను విస్తరించి సాగునీరు అందించిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అనేక డ్యామ్‌ల అభివృద్ధి ద్వారా రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరిచామని తెలిపారు. ఇక




రాయలసీమ ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యమైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీటిని ఎత్తిపోసి ఎండబడ్డ భూములకు నీరు అందించే చర్యలు వేగవంతం చేశామని, రాయలసీమ రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను గతంలోనే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని గుర్తుచేస్తూ, ప్రస్తుతం కూడా రైతులకు సబ్సిడీపై డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలు అందిస్తూ సూక్ష్మ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. నీటి వినియోగాన్ని తగ్గించి, దిగుబడులు పెంచే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని, రైతులకు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తూ ఆధునిక సాంకేతికతను అందిస్తున్నామని వివరించారు. లిఫ్ట్ ఇరిగేషన్ అంశాలపై ప్రభుత్వం చేస్తున్న చర్యలపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని విమర్శించారు. ప్రస్తుతం రైతులు అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, వైసీపీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని వడ్డే సిమెంట్ పోలన్న అన్నారు.

# ఐ సి ఏ ఐ ఉమ్మడి అనంతపురం జిల్లా చైర్మన్ గా అరవింద్ రామ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇనిస్ట్యూట్ అఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ అఫ్ ఇండియా యెక్క సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఉమ్మడి అనంతపూర్ శాఖా చైర్మన్ గా ఛార్టర్డ్ అకౌంటెంట్ అరవింద్ రామ ఎన్నికయ్యారు. జేఎన్టీయూఏ ఎదురుగా ఉన్న ఆ శాఖా కార్యాలయం లో కేంద్ర బడ్జెట్ లో జి ఎస్ టి యెక్క ప్రాముఖ్యత పైన ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ లక్ష్మి చెన్న కేశవా ద్వారా అవగాహన సదస్సును నిర్వహించి జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా దక్షిణ భారత ప్రాంతీయ చైర్మన్ సి ఏ ముప్పాళ్ల సుబ్బా రావు, వైస్ చైర్మన్ సి ఎ సునీల్ కుమార్ మండవ, బ్రాంచ్ ఎక్స్ అఫిసియో సి ఏ యెర్ర తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అరవింద్ రామ మాట్లాడుతూ.. సి ఏ విద్యార్థులకు అన్ని వసతులు కలిగిన లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్(ఐ ఐ టి) ,ఓరియెంటేషన్ కోర్స్(ఓ సి) ,అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్,మేనేజ్మెంట్ కమ్యూనికేషన్(ఎం సి ఎస్) కోర్స్ లకు శిక్షణ తరగతులు, తొందర్లో బ్రాంచ్ లో స్టడీ హాల్ ఓపెన్ చేస్తామని తెలిపారు. శాఖా వైస్ చైర్మన్ గా సి ఏ మహమ్మద్ అబ్దుల్ రఖీబ్, కార్యదర్శి గా సి ఏ రష్మీ ఐనాపూర్,కోశాధికారిగా సి ఏ రాకేష్ గుప్త, సి కా సా చైర్మన్ గా సి ఏ వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడిగా సి ఏ ఫణి కుమార్ ఎన్నికయినట్లు తెలిపారు. కార్యక్రమం లో పూర్వ చైర్మన్లు, ఉమ్మడి అనంతపూర్ జిల్లా లోని ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ పాల్గొన్నారు.



# నేషనల్ సైన్స్ డే వేడుకలు..!

- సైన్స్ ప్రాజెక్ట్ విక్రయంతో అనాథ పిల్లల కొరకు డొనేషన్ స్వీకరణ...
- సేవే పరమావధిగా అనాధలకు అండగా పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 0 రోడ్ లో ఉన్న పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ మరియు ట్యూషన్ సెంటర్స్ నందు శనివారం ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించి విద్యార్థుల సత్తాను చాటారు .ఇందులో విద్యార్థులు నీటి నమూనా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో నడిచే యంత్రం,మనిషి యొక్క హృదయం పనిచేసే రక్త ప్రసరణ వ్యవస్థ, మరియు నీటి సురక్షణ వంటి నమూనాలను తయారుచేసి ప్రతిభను చాటారు. పిల్లలు



తయారుచేసిన నమూనాలను పేద ప్రజలు/నిరాశ్రయుల కు అండగా నిలవడానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులకు మరియు సందర్శనకు వచ్చిన వారికి ప్రాజెక్ట్ అమ్మకాలకు పెట్టి డొనేషన్ సేకరించారు. ఈ సందర్శనలో చాలా మంది వచ్చి చూసి వారికి నచ్చిన ప్రాజెక్ట్ ను తీసుకొని డొనేషన్ బాక్స్ లో డబ్బును వేసి, పేద కుటుంబాలు కొరకు డొనేషన్లు ఇలా చేసే ఈ ప్రయత్నం చేయడశీ చాలా గర్వకారణం అని పిల్లలను మరియు యాజమాన్యం ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , పాఠశాల యాజమాన్యం , ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ జిలాన్ భాష, మేనేజింగ్ డైరెక్టర్ హరి నానుబల, వైస్ ప్రిన్సిపాల్ అనామిక పాల్ ,మరియు పేరెంట్స్ అసోసియేషన్ బృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్రగాయాలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండలం 74 ఉడే గోళం గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మారక్క అనే రుద్రాలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు వెలుగుప్ప మండలం ఎలగలవంగా గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై రాయదుర్గం వైపు వస్తుండగా ఉడే గోళం గ్రామం చెందిన మారక్క నడుచుకుంటూ వస్తు ఉండగా వెనకవైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు గమనించి రాయదుర్గం ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం తీవ్ర గాయాల పాలైన మారక్కను అనంతపురం చేసినట్లు వైద్యులు తెలిపారు

## భాష్యం విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా సైన్స్ డే వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరం హౌసింగ్ బోర్డ్ భాష్యం విద్యాసంస్థల్లో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని కనుల పండగగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాటనీ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, అనంతపురం పాల్గొన్నారు. ఆవిడ మాట్లాడుతూ ఈ ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టను తయారు చేయడం, ఆ ప్రాజెక్టులను వివరించడం తనను అబ్బురపరిచాయని ఒక పాఠశాలలో ఇన్ని ప్రాజెక్టులు చేసి వాటిని వివరించిన విధానం సందర్శకుల



కళ్ళను కట్టిపడేశాయని ఆవిడ అన్నారు. సైన్స్ అంటే ఒక సబ్జెక్టు కాదని సైన్స్ అంటే నేర్చుకోవడం. జ్ఞానం మనిషిని గొప్పవాడిని చేస్తుంది అని పిల్లలు చేసిన ప్రాజెక్టులకు బహుమతులు ఇచ్చి విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ అనంతపురం జిల్లా జెడ్ ఈవో రవి వర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్ఫినిటీ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హౌసింగ్ బోర్డ్, ఆదర్శ నగర్‌లోని ఇన్ఫినిటీ పాఠశాలలో ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రైమరీ నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శనకు ఉంచారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఎంతో సృజనాత్మకంగా, స్ఫూర్తిదాయకంగా ఉండి, వారి పరిశోధనా దృక్పథం, విజ్ఞానంపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబించాయి. చిన్నారుల ప్రతిభ, స్పష్టమైన వివరణలు, ఆత్మవిశ్వాసం కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి. వెంకట చలపతి, లెక్చరర్ ఇన్ ఫిజిక్స్, ఆర్ట్స్ కాలేజ్, అనంతపురం విచ్చేసి విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. అలాగే ప్రిన్సిపల్ జె. రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇన్ఫినిటీ పాఠశాలలో నిర్వహించిన ఈ సైన్స్ డే వేడుకలు విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచాయి.



# బాలాజీ ఫార్మసీ కళాశాల లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, అనంతపురంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విజ్ఞానం దేశ నిర్మాణానికి పునాది అనే సందేశాన్ని విద్యార్థుల్లో నూరిపోస్తూ ఈ కార్యక్రమం సార్థకంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం లేకుండా అభివృద్ధి అసాధ్యమని, ఆధునిక సమాజంలో శాస్త్రీయ దృక్పథం ప్రతి యువకుడి లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు పరిశోధనల ద్వారా దేశ ప్రగతికి యువత కీలక శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక విజ్ఞానాన్ని అలవరచుకోవాలని, పరిశోధనాత్మక దృక్పథంతో సమాజ సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. టి. రాజవర్ధన్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధిస్తున్న పురోగతిని ప్రస్తావిస్తూ, ఆ దిశగా యువత ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విభిన్న శాస్త్రీయ అంశాలపై సృజనాత్మక పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. విజ్ఞాన దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా రూపొందించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. వెంకటనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీ కృష్ణ దేవరాయ పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ

అసంపూర్తి తరగతి గదులను మరమ్మత్తులను చేయిస్తాం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను సమగ్ర శిక్ష అధికారి శైలజ పాఠశాల సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏ బి సి శైలజ దృష్టికి తీసుకెళ్లారు. మా పాఠశాలలో 632 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. వెంటనే స్పందించి ఖచ్చితంగా తరగతులు జరిగే విధంగా వీటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత, ఉపాధ్యాయులు కరుణ, పుల్లమ్మ, రవీంద్ర, రామాంజనేయులు, జనార్ధన్, యుగంధర్, శ్రీనివాసులు, రమేష్, చిక్కిరప్ప, హనుమంత రెడ్డి లావణ్య,నలిని సునంద లక్ష్మీదేవి, హైమావతి, ప్రతిమ, గ్రేసమ్మ, కమలమ్మ, రజని, మహాలక్ష్మి, దీప, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో సరస్వతి దేవి ప్రతిష్ట

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి ప్రతిష్ట, పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష అధికారి శైలజ హాజరయ్యారు. 10వ తరగతి విద్యార్థుల గురించి మాట్లాడుతూ.. మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు పోలీసులు నోటీసులు జారీ

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**–ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలే ఈ నోటీసులకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడిన తీరుపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు, సమావేశాల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఫిబ్రవరి 28, 2026 శనివారం కళ్యాణదుర్గం పోలీసులు ఆయనకు ఈ నోటీసులు అందజేశారు. నమోదైన కేసులో భాగంగా నిర్ణీత తేదీన విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని పోలీసులు అందులో పేర్కొన్నారు. అంబటి రాంబాబుపై ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో (గుంటూరు, పల్నాడు, రాజమండ్రి) పలు కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా జనవరి చివరలో చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేయగా, ఇటీవల ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ నోటీసుల వ్యవహారం అనంతపురం జిల్లా రాజకీయాల్లో మరోసారి వేడిని పెంచింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తుండగా, చట్టప్రకారమే చర్యలు ఉంటాయని కూటమి నేతలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసంలో ఉంటున్నారు. కళ్యాణదుర్గం పోలీసుల విచారణకు ఆయన ఎప్పుడు హాజరవుతారనేది వేచి చూడాలి.





## రిషి విద్యాలయంలో ఘనంగా విద్యా ప్రదర్శన

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా రిషి విద్యాలయంలో విద్యా ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల తల్లిదండ్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు ప్రదర్శన స్టాళ్లను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా వీక్షించారు. అన్ని విషయాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రయోగాలు, మోడళ్లు, చార్టులు, పాత్రాభినయాలు మరియు డిజిటల్ ప్రదర్శనలు నిర్వహించారు. డీన్ భాస్కర్ రెడ్డి విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. సీఏఓ రవీంద్ర ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా భావన పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కల్యాణి ప్రతి విద్యార్థికి తన ప్రతిభను ప్రదర్శించే వేదిక కల్పించడం మా లక్ష్యమని తెలిపారు. ఏఓ రంగారెడ్డి ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కృషిని హృదయపూర్వకంగా అభినందించారు.



## ఘనంగా జరిగిన నేషనల్ సైన్స్ డే వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వాటిని వారు పరిశీలించి ఆ ప్రాజెక్టు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్స్ ఎగ్జిబిషన్ అనేది అందరూ అలవాటు చేసుకోవాలని, అప్పుడే మెదడుకు మంచి నైపుణ్యము, అనుభవము చేకూరుతుందని తెలిపారు. క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను ఉపాధ్యాయులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ చాంద్ భాషా, డైరెక్టర్లు పోలా ప్రభాకర్, డాక్టర్ బివి సుబ్బారావు కూడా విద్యార్థుల నమూనాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం, ఇంచార్జ్ బినోయి ఫ్రాన్సిస్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సభ్యులను ఆకస్మికంగా సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలు ఉండే గదులను, వంట గదిని, పరిసరాలను, వివిధ రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీలు భుజించే అన్నాన్ని కూడా వారు రుచి చూశారు. అనంతరం జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖైదీలకు అన్ని వసతులు, నాణ్యమైన భోజనం, భద్రత తప్పనిసరిగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ సూపరెంట్ కు తెలియజేశారు. ఎవరికైనా న్యాయవాదులు లేకపోతే ఉచితంగా న్యాయ సహాయం లాయర్ల ద్వారా కల్పిస్తామని తెలిపారు. అనంతరం ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలుగా మీ సమస్యలు ఏదైనా ఉంటే జైలులో గల కంప్లైంట్ బాక్సులు వేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరసింహామూర్తి, శామీర్ భాష, పారా లీగల్ వాలంటీర్, కోటి సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి



### విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ సూచన

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్**

హైస్కూల్ దశలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థి లోకానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. బొమ్మనహాల్ మండల కేంద్రంలో జిందాల్ షా యాజమాన్య సౌజన్యంతో పునర్ నిర్మించిన ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాల భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభగల ఉపాధ్యాయులను నియమించడం జరుగుతోందన్నారు. ఉపాధ్యాయ నియామకపు పోటీ పరీక్షల్లో లక్షలాది మంది పాల్గొంటుండగా వారిలో అత్యుత్తమ ప్రతిభ కలిగినవారే ఉపాధ్యాయులుగా నియమింప బడుతున్నారన్నారు. ఎవరు సిఫార్సులు ఉండవని, కనీసం ముఖ్యమంత్రి అనుకున్న ఉద్యోగాలు ఇప్పించే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. అంతటి మేధోసంపత్తి కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తుండటం గొప్ప అదృష్టమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ భాగం పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలే చదువుకుంటున్నారన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అందుకునే దిశగా పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. అప్పుడే ఉపాధ్యాయుల కృషికి తగిన ప్రతిఫలం లభిస్తుందన్నారు. చదువుకొని దశలో పాఠ్యాంశాల పట్ల మినహా ఇతరాత్ర ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దన్నారు. ముఖ్యంగా టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉజ్వలమైన భవిష్యత్తుతో మెరుగైన సమాజ స్థాపనకు విద్యార్థులు దోహదపడాలని తెలియజేశారు. సాధారణంగా పరిశ్రమలు ఏర్పాటుచేసే పెద్ద పెద్ద సంస్థలు సామాజిక బాధ్యతగా ఆయా గ్రామాల అభివృద్ధికి దోహదపడటం



జరుగుతోందన్నారు. స్థానికంగా జిందాల్ షా కంపెనీ పాఠశాల పునర్ నిర్మాణం పనులతో పాటు పాఠశాలకు అవసరమైన వసతులను, సౌకర్యాలను కల్పించిందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం దాదాపు రూ.20 లక్షలు ఖర్చు పెట్టిందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమ విస్తరణ పనులు కూడా చేపట్టిందన్నారు. తద్వారా ఈ ప్రాంత వారికి ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. త్వరలో ఈ విషయంపై సంబంధిత సంస్థ ప్రతినిధులతో చర్చించి స్థానికులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ నాగేశ్వరరావు, తహసిల్దార్ మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ వీరన్న, జిందాల్ ప్రతినిధి సర్కార్, టీబీ డ్యాం ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డి, సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, టిడిపి నాయకులు కుమ్మరి మల్లికార్జున, ముల్లంగి నారాయణస్వామి, తిమ్మరాజు, పయ్యావుల అనిల్, పయ్యావుల మోహన్, కొత్తపల్లి మహేంద్ర, మాలపాటి ధనంజయ, సోమనాథ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### యలగలవంక ఉన్నత పాఠశాలలో

# ఘనంగా సైన్స్ డే







**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక ఉన్నత పాఠశాల నందు సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సూరిబాబు, సైన్స్ ఉపాధ్యాయులు వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, గుండ్లపల్లి కాంప్లెక్స్ హెచ్ ఎం ఎర్రిస్వామి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1928, ఫిబ్రవరి 28న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ "రామన్ ప్రభావాన్ని" కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో మన కార్యకలాపాలలో సైన్స్ నిత్యమూ కలిసి ఉంటుందని, విద్యార్థులు సీవీ రామన్, న్యూటన్, కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని, తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని మాట్లాడారు. తర్వాత పాఠశాలలోని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ లు, నమూనాలు పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ అశోక్, గ్రామపెద్దలు సుదర్శన్ రెడ్డి, నారాయణ స్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రజని, వనజ, చిత్తప్ప, శంకర్ నారాయణ రెడ్డి, వెంకటేష్ నాయక్, రమేష్ చౌదరి, షాజహాన్, శంకర్ రెడ్డి, శ్యామ్ బాబు, ఏం ఆర్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రచ్చుమర్రిలో ఆంజనేయస్వామి గుడి

# ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం, రచ్చుమర్రి గ్రామంలో అంజనేయ స్వామి గుడి ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం మరియు గ్రామ దేవతలు ఎల్లమ్మ, సుంకల్లమ్మతో పాటు వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు మరియు వైసిపి రాయదుర్గము సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం గ్రామ దేవతల విగ్రహాలను ఆవిష్కరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి పునాది వేస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అభాగ్యులకు ఆసరాగా

# చంద్రబాబు నాయుడు

- పెన్షన్ సాయం కాదు ఓ ఆర్థిక భరోసా
- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** పింఛన్ ప్రతి పేదకు ఓ ఆర్థిక భరోసా, భద్రత కల్పిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతినెల పెద్ద ఎత్తున సామాజిక పెన్షన్ల పంపిణీ చేస్తోందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే రాష్ట్రంలో ఏదో ఒక గ్రామానికి వెళ్లి ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నారన్నారు. అదే విధంగా ప్రజా వేదిక నిర్వహిస్తూ ఆ గ్రామస్తులతో మాట్లాడతున్నారన్నారు. ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు, కూటమి నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొంటున్నారన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.51వేల కోట్ల ఈ సామాజిక పెన్షన్ల పంపిణీ కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఏదో సహాయంగా కాకుండా, ఇదొక బాధ్యతగా ప్రభుత్వం చేస్తుంది అన్నారు. సొంతంగా బతకలేని వాళ్ళు, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వాళ్ళు, అప్పులు చేస్తూ ఆ కుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశంతో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంత పెద్ద మొత్తంలో ఎక్కువ మందికి అందజేయడం జరుగుతోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే 36,592 మందికి క్రమం తప్పకుండా ప్రతి నెల రూ.16 కోట్లు నేరుగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదల చేతుల్లోకి నేరుగా డబ్బు వెళుతున్న



ఓ ఉదాత్తమైన కార్యక్రమంలో పాల్గొంటుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ గ్రామంలో ఓ వ్యక్తి పక్షవాతంతో దాదాపు 8 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై మాట్లాడలేని స్థితిలో ఉన్నారన్నారు. ఇట్లాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తాను ఏమీ చేయలేని నిస్సహాయ స్థితికి వచ్చానని చాలా వేదనకు గురవుతున్నారన్నారు. తనను చూడగానే కంటినీరు పెట్టడం చూస్తే..! చాలా బాధ అనిపించిందని ఆందోళన వ్యక్తపరిచారు. అదే సందర్భంలో ఈ ప్రభుత్వం ఉండడం వల్ల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావడం వల్ల ఇంత మంది పేదలకు ఒక ఆర్థిక భరోసా కల్పిస్తుండటం సంతృప్తి కలిగిస్తోందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇన్ని లక్షల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారందరికీ ఆర్థిక భరోసా కల్పిస్తోందనే ఆనందాన్ని కాలవ వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, నాగిరెడ్డిపల్లి హనుమంతు,కదిరంపల్లి సోము, రామస్వామి, సుంకన్న,తిమ్మారెడ్డి, వేపరాళ్ల వన్నూరుస్వామి, రాఘవేంద్ర, కేంచానపల్లి మురళి, శ్రీపతి, భూషి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల్లో సృజనాత్మకతను

# పెంపొందించేందుకే సైన్స్..

### దీక్షిత స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి

**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే సైన్స్ ఎంతో దోహదం చేస్తుంది అని రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో ఉన్న దీక్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఉదయం 9 గంటల నుండి సైన్సు రంగోలి మరియు సైన్స్ కి సంబంధించిన కృత్యాలు విద్యార్థులు తయారు చేయడం జరిగినది. ఇందులో పాఠశాల విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. పర్యావరణ రహిత పర్యావరణాన్ని రక్షించుకోవడం వంటి అంశాలకు సంబంధించిన నమూనాలను విద్యార్థులు ఎంతో చక్కగా ప్రదర్శించారు. విద్యార్థుల సైన్సుకృత్యాలు చేసినందుకు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అలాగే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు ఆంజనేయులు కరస్పాండెడ్ చంద్రశేఖర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ సిపి చంద్రశేఖర్ రెడ్డి, హెడ్మాస్టర్ నారాయణప్ప, ఏఓ సాయిలత సైన్స్ టీచర్స్ కే .ఆంజనేయులు, రవికుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌ను దొంగ సాక్ష్యాలతో

# క్లోజ్ చేస్తారా ?

- బాధితులను రికార్డులు చూడమనటం ఎక్కడైనా చూశారా
- ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అవినీతి అక్రమాలు నిగ్గు తేలుస్తాం
- ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీలపై పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదులు చేస్తే వాటిని దొంగ సాక్షాలతో సంతకాలు చేసి క్లోజ్ చేయడం పట్ల ఎస్సీ జనసంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్యసాయి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పరిపాలనా వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అవినీతి ఎలా జరిగిందో ఆధారాలతో సహా ఫిర్యాదుదారులు సమర్పించినప్పటికీ, సంబంధిత అధికారులు నిష్పక్షపాత విచారణ చేపట్టాల్సింది పోయి బాధితులకే "మీరు రికార్డులు చూసుకోండి" అని చెప్పడం పరిపాలనా వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు. దొంగ సంతకాలు, తప్పుడు సాక్ష్యాలు, నకిలీ నివేదికలు సృష్టించడం వంటి చర్యలు నైతికంగా తప్పు మాత్రమే కాకుండా చట్టపరంగా కూడా తీవ్రమైన ఉల్లంఘనలని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ సమర్పించిన ఫిర్యాదులపై సరైన విచారణ జరపకుండా వాటిని తప్పుడు విధానాల్లో మూసివేయడం ద్వారా పీడీ ప్రమీల అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం జరిగిందని కులాయప్ప తెలిపారు. ఎస్సీ ఉద్యోగి సుదీష్ వర్మను ఎటువంటి సరైన విచారణ లేకుండా అక్రమంగా టర్మినేట్ చేయడం అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని, మెమోలు జారీ చేసి ఎస్సీలపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ధర్మవరంలో



పనిచేస్తున్న సీడీపీఓ ఎర్రిలక్ష్మిని అనవసరంగా బదిలీ చేసి అడిషనల్ సీడీపీఓగా పంపించడం వెనుక కేవలం కక్ష సాధింపులేనన్నారు. అలాగే పుట్టపర్తి సీడీపీఓగా ఉన్న జయంతిని స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నప్పటికీ ధర్మవరంలో అడిషనల్ సీడీపీఓగా నియమించడం కూడా అనుమానాస్పదమని పేర్కొన్నారు. తనకు అనుకూలంగా ఉన్నవారిని ఒకలా, అవినీతికి సహకరించని వారిని మరోలా చూడటం పరిపాలనా దుర్వినియోగమని, ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను అణగదొక్కే చర్యగా మారిందని తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పీడీ ప్రమీలను వెంటనే సస్పెండ్ చేయాలని, తప్పుడు ఎండార్స్‌మెంట్ ఇచ్చి గ్రీవెన్స్‌ను మూసివేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదంతా చూస్తుంటే ఆర్జేడీ రోహిణి విచారణలు చేస్తున్నప్పటికీ ఆమె పీడీ ప్రమీలకు సహకరిస్తున్నట్లుగా స్పష్టమవుతోందన్నారు. కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలపై విచారణలు తూతూ మంత్రంగా జరగడం వెనుక అంతర్గత కారణాలు ఏమిటో వెలికి తీయాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకుని అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారీగా విజృంభిస్తున్న చికెన్ పాక్స్



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరధిలోని కదరాంపల్లీ గ్రామంలో దాదాపు 20 మందికి పైగ గ్రామస్థులకు చికెన్ పాక్స్ విజరంభించిందని సంబంధిత వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు

## అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల పరిధిలోని డీ చెన్నేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గుడి వెంకటేషులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి సూచనల మేరకు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం చామంతి కుమారి, వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రొద్దం, మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెదేపా నాయకులు మాజీ కో ఆప్షన్ నెంబర్ అక్బర్, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, చంద్రశేఖర్, యానిమేటర్ దాసరి కనుమ, నరసింహమూర్తి, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. తేదేపా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## కేశఖండన వేడుకలో పాల్గొని

# చిన్నారిని ఆశీర్వదించిన ధర్మతేజ



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల పరిధిలోని అయ్యంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దేవరకొండ ప్రసాద్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు హయాన్ష్ ఆర్యన్ కేశఖండన వేడుకలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ స్థానిక నాయకులతో కలసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సింగల్ విండో అధ్యక్షుడు అచంపల్లి బాబయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




కదిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ దృశ్యాలు



## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా ఒక్కరోజు ముందుగానే బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ మండల టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5618పెన్షన్లకు గాను 5034పంపిణీ చేయడం జరిగిందని 89.60శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన 584పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, వీఆర్వో శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు జియం జిఎం శేఖర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అయన సోదరుడు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు సినీ నిర్మాత జియం సూరేష్ ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వందరోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు కొనసాగుతుండగా విద్యార్థులకు అల్పాహారం అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అల్పాహారం అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ వేడుకలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉప్పర హాల్ గ్రామంలో వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వేదవతి హగిరిలో పవిత్ర జలాశయంతో అభిషేకం చేయించారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమార్చన పుష్ప అలంకరణ ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని పూరవీధులకుండా ఊరేగించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శెట్టూరు మండల సిపిఐ శాఖ కార్యదర్శిగా చాలవాది ప్రభాకర్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలంలోని శెట్టూరు గ్రామ సీపీఐ పార్టీ మాజీ అధ్యక్షుడు వై జయరాములు సమక్షంలో కామ్రేడ్ ఉప్పర సీనప్ప ఇంటిదగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు అందరూ కలిసి సీపీఐ పార్టీ శాఖ కార్యదర్శిగా పార్టీ సభ్యులు అందరూ కలిసి అంగీకారం తెలిపి సీపీఐ శాఖ కార్యదర్శిగా చాలావాడి ప్రభాకర్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ సీపీఐ పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా శాఖా కార్యదర్శి నిర్ణయాలు తీసుకొంటూ పార్టీని ముందుండి నడిపించాలన్నారు. పార్టీలో శాఖ కార్యదర్శి నాన్న హనుమప్ప సీపీఐ పార్టీకి ఎనలేని సేవ చేశారు. అలాగే నీ భాధ్యత కూడా ఉండాలని సభ్యులు కోరారు. సీపీఐ శాఖా కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటానని, పార్టీని మండలంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, వాళ్ళ సమస్యలను కూడా అందుబాటులో ఉండి, పార్టీని ముందుండి నడిపిస్తానని, మా నాన్న పేరును, నిలబెడుతానని, సీపీఐ సభ్యుల సమస్యలను, సభ్యులకు అందుబాటులో ఉంటానని, సభ్యులు కూడా అంతే అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో వై జయరాములు, క్రిష్టప్ప, కోడిపల్లి నరసింహులు, చెట్ల జయరాములు, ఉప్పర సీనప్ప, చెన్నమల్లి, వన్నరప్ప, అంజినప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీని పర్యవేక్షణ చేసిన తహశీల్దార్ మధు నాయక్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో చేపట్టిన ఎన్టీయర్ సామజిక భద్రత పెన్షన్ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ మధు నాయక్ పర్యవేక్షణ చేశారు. మొదటి వార్డులో సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణ చేసి పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేయడమైనది. అలాగే పలు వార్డులలో జరుగుతున్న ఈ పెన్షన్ పంపిణీ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగరాజు, మాజీ వార్డు మెంబర్ క్రిష్టప్ప, చంద్రశేఖర్, శివ, విఆర్ఓ అశోక్ కుమార్, అటెండర్ జి నంజుండేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఆర్డిఓగా రామసుబ్బయ్య పదవి బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం ఇన్చార్జ్ ఆర్డిఓ గా రామసుబ్బయ్య శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. వీరు పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ యందు నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు కొనసాగిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారు ధర్మవరం డివిజన్ ఇన్చార్జి ఆర్డీవో గా సేవలు కొనసాగిస్తారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సోమవారము జరిగే గ్రీవెన్స్ డే ను రెవెన్యూ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది వారికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్షేత్రస్థాయిలో అనధికార లేఔట్ల పరిశీలన



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం ఆర్ డిడిటిసిపి సంజీవ కుమార్ ఆదేశాల మేరకు డీటీసీపీఓ సువర్ణ, టిపిఏ సుదర్శన్, ఎల్ ఆర్ ఎస్ మరియు ఐపిఎల్పి పురోగతి గూర్చి పెనుగొండ నగర పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో నాలుగు అనధికార లేఔట్లను పరిశీలించడం జరిగింది. మరియు అనధికార లేఔట్లు, భవనాలు కలిగియున్న ప్రజలు ప్రస్తుతం అమలులో ఉన్న ఎల్ఆర్ఎస్ స్కిముల ద్వారా సద్వినియోగం చేసుకోని క్రమబద్ధీకరించుకొనెల చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక సిబ్బందికి సూచించారు. అదే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమించి అనధికార లేఔట్ మరియు భవనాలు నిర్మాణం చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వి సతీష్ కుమార్ మరియు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగింది

– మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికీ కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 95 శాతము పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సోమవారం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ విజయభాస్కర్, సచివాలయ ఇంచార్జ్ అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథానికి శ్రీకారం చుట్టిన కాలవ శ్రీనివాసులు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని కనేకల్ క్రాసింగ్ వద్ద శనివారం స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రారంభించారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ రథం ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేర్వేరు విధాలుగా సేకరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పారిశుధ్యం, శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత అత్యంత అవసరమని ఆయన సూచించారు. స్వచ్ఛ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో విజ్ఞానాన్ని పెంపొందించే రామన్ ఎఫెక్ట్ ను ధృవీకరించిన ఈ రోజును సైన్స్ డేగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్,ఉపాధ్యాయ బృందం ముఖ్య అతిథిగా డా. టి.జితేంద్ర పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే ప్రశ్న వినోద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో పిల్లలు ఎంతో నైపుణ్యంతో రామన్ ఎఫెక్ట్, పర్యావరణం,హార్టికల్చర్, డ్రిప్ ఇరిగేషన్, న్యూరాన్, హైడ్రో పవర్ ప్లాంట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, విజన్ 2047, ఏ ఐ కు సంబంధించిన మొదలగు నమూనాలను చేసి ప్రదర్శించి చక్కగా వివరించారు.వీటిని



పర్యవేక్షణ చేయడానికి ముఖ్య అతిథిగా డా. టి.జితేంద్ర ఎమ్మెస్సీ పిహెచ్డి అసోసియేట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, విచ్చేశారు. ఆయన అన్ని నమూనాలను, ప్రాజెక్టులను తిలకించి విద్యార్థిని విద్యార్థులకు సలహాలు,సూచనలను ఇవ్వడంతో పాటు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన న్యాయ నిర్ణేతగా వ్యవహరించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, బహుమతులను ప్రధానం చేశారు.తల్లితండ్రులు సాయి విజ్ఞాన్ పాఠశాలలో చదువుతో పాటు తమ పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పాఠశాల చేస్తున్న కృషిని చూసి పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

---

### అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో

# ఎస్సై చిలకల బాబు

## ఘనంగా పదవి విరమణ సన్మానం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనం ఎస్సై చిలకల బాబుకు ఘన సన్మానం అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చిలకల బాబు రిటైర్మెంట్ వేదికను అత్యంత వైభవంగా నిర్వహించారు. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలు క్రమశిక్షణతో, అంకితభావంతో సేవలందించిన చిలకల బాబుకు సహచరులు, స్నేహితులు, బంధువులు కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా హాజరై మాట్లాడుతూ, చిలకల బాబు సేవలను ప్రశంసించారు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాకుండా మడకశిర, గోరంట్ల ప్రాంతాల్లో కూడా తన కర్తవ్యనిర్వహణలో విశేష ప్రతిభ చూపారని తెలిపారు. బాధితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా న్యాయం చేయడం ఆయన విధి లక్షణమని కొనియాడారు. పోలీస్ సేవలో తన జీవితాన్ని అంకితం చేసిన చిలకల బాబు, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడంలో ముందుండేవారని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. గోరంట్ల సీఐ శేఖర్, అనంతపురం రూరల్ సీఐ శేఖర్, ఇతర ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, స్నేహితులు, బంధువులు కార్యక్రమానికి హాజరై చిలకల బాబు దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు. సభలో పలువురు ప్రసంగిస్తూ, చిలకల బాబు సౌమ్య స్వభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథం పోలీస్ శాఖకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.